IRS PUBLICATIONS
e-mail: irspublications123@gmail.com
http://www.suryavastavam.in

Truth of News
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

ఆదివారం 30 జూన్ 2024 తిరుపతి
సంపుటి 1 సంచిక 26
పేజీలు 8+8 వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Tirupati, Guntur, Nellore, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



శ్రద్ధాంజలి

# పెన్షనర్లకు బాబు లేఖ



విజయవాడ, జూన్ 29 (సూర్య వాస్తవం) : ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ మేరకు పింఛన్ దారులకు శనివారం బహిరంగ లేఖ రాశారు. ఆర్థిక సమస్యలున్నా.. ప్రజా సంక్షేమం కోసం తొలి రోజు నుంచే నిర్ణయాలు తీసుకుంటు న్నామని అన్నారు. 'ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగానే పింఛన్ ఒకేసారి రూ.వెయ్యి పెంచి ఇస్తున్నాం. దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్ ఇస్తున్నందుకు సంతోషంగా ఉంది. జులై 1 నుంచి ఇంటి వద్దే పెన్షన్ అందిస్తాం. పింఛన్ల విషయంలో అప్పటి వైసీపీ ప్రభుత్వం మిమ్మల్ని ఎంతో క్షోభ పెట్టింది. ఎన్నికల సమయంలో 3 నెలలు మీ కష్టాలు చూసి చలించిపోయాను. వడగాలులు, మండుటెండల మధ్యలో ఎంతో మంది పింఛన్ దారులు పెన్షన్ సకాలంలో అందక ఎన్నో అగచాట్లు పడ్డారు. ఆ ఇబ్బందులను చూసి ఏప్రిల్ నుంచే పింఛన్ పెంపును వర్తింపచేస్తానని మాట ఇచ్చాను. పింఛన్ల పెంపు వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై నెలకు అదనంగా రూ.819 కోట్ల భారం పడనుంది. ఏప్రిల్, మే, జూన్ నెలలకూ పెంపును వర్తింపచేసి మొత్తం పింఛన్ జులైలో మీకు అందిస్తున్నాం.' అని చంద్ర బాబు లేఖలో పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు తొలి 5 సంతకాల్లో రెండో సంతకం పెన్షన్ల పెంపుపైనే చేశారు. ఒకటో కేటగిరీ లోని వృద్ధులు, వితంతువులు ఇతర 11 ఉప కేటగిరీలకు చెందిన వారి పింఛన్ సొమ్ము రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచారు. ఏప్రిల్ నుంచే దీన్ని అమలు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు మొత్తం 3 నెలలకు సంబం ధించి ఎరియర్లతో కలిపి జులైలో ఒకేసారి రూ.7 వేలు అందించనున్నారు. అలాగే, రెండో కేటగిరీలో పాక్షిక దివ్యాంగులకు రూ.3 వేల – రూ.6 వేలు, మూడో కేటగిరీకి సంబంధించి పూర్తి స్థాయి దివ్యాంగులకు రూ.5 వేల – రూ.15 వేలు, నాలుగో కేటగిరీలోని కిడ్నీ, తలసేమియా వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంచిన పింఛన్ సొమ్ము అందించనున్నారు. జులై 1 ఉదయం 6 గంటల నుంచే లబ్ధిదారుల ఇంటి వద్దే గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు పెన్షన్లు అందిస్తారు. ఈ మేరకు ఒక్కో ఉద్యోగి 50 మందికి పెన్షన్లు అందించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను సీఎస్ నీరభ్ కుమార్ ఇప్పటికే ఆదేశించారు. వీలైనంత వేగంగా ఒకే రోజులో పెన్షన్ల పంపిణీ పూర్తి కావాలని.. అవసరమైతే మంగళవారం కూడా పంపిణీ చేపట్టా లని నిర్దేశించారు.రాష్ట్రంలో పెరిగిన పింఛన్ల మేరకు 65,18, 496 మంది లబ్ధిదారులకు రూ.4,399.89 కోట్లు పంపిణీ చేయనున్నారు. వీరిలో 64.75 లక్షల మందికి ఇంటి వద్ద రూ.4,369.82 కోట్లుఇంటి వద్ద అందించనుండగా.. మిగిలి న 43 వేల మంది బయట చదువుకునే దివ్యాంగ విద్యార్థులకు రూ.30.05 కోట్లను నేరుగా వారి అకౌంట్లలోకి జమ చేస్తారు.

# నైతిక ఓటమి ఎదురైనప్పటికీ..

## ప్రధానిపై సోనియా విమర్శలు



న్యూఢిల్లీ జూన్ 29 (సూర్య వాస్తవం) : లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వ్యక్తిగత, రాజకీయ, నైతిక పరాజయాన్ని సూచించి నప్పటికీ.. అసలేం జరగనట్లుగానే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వ్యవహరిస్తున్నానని కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ విమర్శించారు. ప్రజాతీర్పును ప్రధాని అర్థం చేసుకున్నారనడానికి ఒక్క ఆధారం కూడా లేదని ఓ వార్తాసంస్థకు రాసిన కథనంలో పేర్కొన్నారు. లోక్‌సభ స్పీకర్ ఎన్నికలో ప్రభుత్వంతో ఏకాభిప్రాయానికి 'ఇండియా' కూటమి అంగీకరించిందని చెప్పారు. సంప్రదాయాలకు అనుగుణంగా డిప్యూటీ స్పీకర్ పదవిని ప్రతిపక్షానికి కేటాయించడం న్యాయ మని.. అయితే, ఈ అభ్యర్థననూ ప్రభుత్వం తోసిపుచ్చిం దన్నారు. పార్లమెంటులో సమతుల్యత, ఉత్పాదకతను పెంపొందించేందుకు విపక్ష కూటమి కట్టుబడి ఉందన్నారు. "జూన్ 4న ఓటర్లు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. అయినా, ఏమీ మారనట్లుగా ప్రధాని కొనసాగుతున్నారు. ఆయన 'ఏకాభిప్రా యం' విలువను బోధిస్తారు. కానీ, నిందారోపణలకూ అవకాశం కల్పిస్తారు" అని సోనియా విమర్శించారు. ప్రధాని, లోక్‌సభ స్పీకర్, భాజపా నేతలు 'ఎమర్జెన్సీ' గురించి ప్రస్తావించడాన్ని.. రాజ్యాంగంపై దాడి నుంచి ప్రజల దృష్టిని మళ్లించే యత్నంగా పేర్కొన్నారు. ఎమర్జెన్సీ విషయంలో 1977 మార్చిలో దేశ ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని గుర్తుచేశారు. పార్లమెంటు ద్వారా పూర్తిస్థాయి పరిశీలన జరిగే వరకు కొత్త నేర న్యాయ చట్టాల అమలును నిలిపివేయా లన్నారు. 'నీట్' వివాదాన్ని ప్రస్తావిస్తూ.. 'పరీక్ష పే చర్చ' చేసే ప్రధాని.. పరీక్ష పత్రాల లీకేజీ ఘటనలపై మాత్రం మౌనంగా ఉండడాన్ని ప్రశ్నించారు.

## ఎమర్జెన్సీ సమయంలో ఇందిరాగాంధీ మమ్మల్ని జైల్లో వేయించారేగానీ..: లాలూ ప్రసాద్ యాదవ్



పట్నా జూన్ 29 (సూర్య వాస్తవం) : దాదాపు 50 ఏళ్ల క్రితం ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీపై ఇటీవల రాష్ట్రపతి తన ప్రసంగంలో ప్రస్తావించారు. దానికి ముందు ఆ అత్యయిక పరిస్థితిని ఉద్దేశించి ప్రధాని మోదీ కాంగ్రెస్‌పై విమర్శలు చేశారు. ఈ నేపథ్యంలో ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యా దవ్ స్పందించారు. నాడు ఇందిర తమను జైల్లో పెట్టించారు. ఎన్నడూ వేధించ లేదనివ్యాఖ్యానించారు. మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై విమర్శ లు గుప్పించారు. "ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు జయప్రకాశ్ నారాయణ్ ఏర్పాటు చేసిన కమిటీకి కన్వీనర్‌గా పనిచేశాను. అప్పుడు మెయింటినెన్స్ ఆఫ్ సెక్యూరిటీ యాక్ట్ కింద జైల్లో పెట్టారు. 15 నెలలు జైల్లో ఉన్నాను. ఎమర్జెన్సీ గురించి మాట్లాడుతున్న మోదీ, జేపీ నడ్డా, ఇతర కేంద్రమంత్రుల గురించి మేం వినలేదు. ఇందిర ఎంతో మందిని జైల్లో వేయించారు కానీ.. ఎవరినీ వేధించలేదు. ఆమె కానీ, ప్రభు త్వంలోని మంత్రులు కానీ మమ్మల్ని దేశ వ్యతిరేకులని అనలేదు. మన ప్రజాస్వా మ్యంపై 1975 నాటి స్థితి ఒక మరకలాంటిదే. కానీ, 2024లో విపక్షాలను గౌరవించని వారిని ఎవరూ మర్చిపోకూడదు" అని ఎక్స్ వేదికగా వెల్లడించారు.

# కొండగట్టును దర్శించుకున్న పవన్ కళ్యాణ్



కొండగట్టు,జూన్ 29 (సూర్య వాస్తవం) : ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పవన్‌ను చూసేందుకు భారీ సంఖ్యలో స్థానికులు ఆలయానికి తరలివచ్చారు. శనివారం ఉదయం హైదరాబాద్ నుంచి బయలు దేరిన పవన్‌కు.. మార్గమధ్యలో ప్రజలు ఘన స్వాగతం పలికారు. తుర్కపల్లి క్రాస్ రోడ్స్ వద్ద జనసేన నాయకులు గజమాలతో ఆయనను సత్కరించారు. పవన్ రాక నేపథ్యంలో.. జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. హైదరాబాద్‌లోని తన నివాసం నుంచి రోడ్డుమార్గంలో శనివారం ఉదయం ఆయన కొండగట్టుకు బయల్దేరారు. ఈ సందర్భంగా ఆయనకు దారి పొడవునా అభిమానులు ఘనస్వాగతం పలికారు. ముందుగా హైదరాబాద్ శివారులోని తుర్కపల్లిలో పవన్ కల్యాణ్‌ను చూసేందుకు భారీగా తరలివచ్చారు. తుర్కపల్లి నుంచి బయల్దేరిన తర్వాత సిద్దిపేట జిల్లా ములుగు మండలం వంటిమామిడి వద్ద కూడా జనసేన అధినేతకు ఘన స్వాగతం లభించింది. అక్కడ పవన్ కల్యాణ్‌ను గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా అభిమానులు అందించిన వీరఖడ్గంతో ఆయన ఫొటోలకు పోజులిచ్చారు. అనంతరం అభిమాను లకు అభివాదం చేసుకుంటూ కొండగట్టుకు బయల్దేరి వచ్చారు. ఏపీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించడంతో పవన్ కల్యాణ్ వారాహి అమ్మవారి దీక్షను చేపట్టారు. 11 రోజుల పాటు నిష్టతో ఈ దీక్షను పాటించనున్నారు. ఈ క్రమంలోనే తమ ఇలవేల్పు అయిన కొండగట్టు ఆంజనేయ స్వామిని ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా, గత ఏడాది ఎన్నికలకు ముందు ప్రచారం మొదలుపెట్టిన పవన్ కల్యాణ్.. తన వారాహి ప్రచార రథానికి కొండగట్టులోనే ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం వారాహి విజయయాత్రను నిర్వహించారు.

## పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరుకానున్న సిఎం చంద్రబాబు




అమరావతి జూన్ 29 (సూర్య వాస్తవం) : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జులై 1వ తేదీ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నారు. మంగళగిరి నియోజకవర్గం పెనుమాకలో ఉదయం 6 గంటలకు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సిఎం పాల్గొంటారు. అనంతరం జరిగే ప్రజా వేదిక కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులు, ప్రజలతో ముచ్చటిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు 65,18,496 మంది లబ్ధిదారులకు రూ.4,408 కోట్లు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సిద్దమైంది. ఇందులో భాగంగా స్వయంగా సిఎం కూడా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలు, ఎంపిలు అంతా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కానున్నారు.

## సీబీఐ జ్యుడీషియల్ కస్టడీకి కేజ్రీవాల్.. అనుమతించిన కోర్టు



దిల్లీ జూన్ 29 (సూర్య వాస్తవం) : మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన ఆప్ జాతీయ కన్వీనర్, దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ను 14 రోజుల పాటు సీబీఐ జ్యుడీషియల్ కస్టడీకి అనుమతిస్తూ దిల్లీ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు సీబీఐ చేసిన విజ్ఞప్తికి కోర్టు శనివారం అంగీకారం తెలిపింది. విచారణ సమయంలో కేజ్రీవాల్ సరిగా సహకరించలేదని సీబీఐ రిమాండ్ దరఖాస్తులో కోర్టుకు తెలిపింది. నేరం నుంచి తప్పించుకునేందుకు సాక్ష్యాలకువిరుద్ధంగా సమాధానాలు ఇచ్చారని.. కొన్నింటికి అసలు సమాధానం చెప్పలేదని వెల్లడించింది. ఇదంతా ఉద్దేశపూర్వకంగా చేస్తున్నారని ఆరోపించింది. మరికొన్ని రోజుల పాటు కస్టడీకి అప్పగించాలని న్యాయస్థానాన్ని కోరింది.

# సంపాదకీయం

## కాంగ్రెస్ సీనియర్ నేత డి శ్రీనివాస్ కన్నుమూత



హైదరాబాద్, సూర్యా వాస్తవం: హైదరాబాద్‌లోని తన నివాసంలో శ్రీనివాస్ తెల్లవారుజామున 3 గంటలకు తుదిశ్వాస విడిచారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న శ్రీనివాస్ గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. డిఎస్‌గా ప్రసిద్ధి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ రాజ్యసభ సభ్యుడు ధర్మపురి శ్రీనివాస్ దీర్ఘకాలిక అనారోగ్యంతో శనివారం తెల్లవారుజామున తన నివాసంలో కన్నుమూశారు. ఆయన వయసు 76. నిజామాబాద్ బీజేపీ ఎంపీ అరవింద్ ధర్మపురితో సహా ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆయన పెద్ద కుమారుడు ధర్మపురి సంజయ్ కాంగ్రెస్ నాయకుడు మరియు నిజామాబాద్ మాజీ మేయర్. హైదరాబాద్‌లోని తన నివాసంలో తెల్లవారుజామున 3 గంటలకు శ్రీనివాస్ తుదిశ్వాస విడిచారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న శ్రీనివాస్ గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆదివారం నిజామాబాద్‌లో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. శ్రీనివాస్ మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం తెలుపుతూ, మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పీసీసీ అధ్యక్షుడిగా శ్రీనివాస్ కీలకపాత్ర పోషించారని, సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీకి విశేష సేవలందించారని గుర్తుచేశారు. కాంగ్రెస్ కార్యకర్త నుంచి ఉన్నత స్థాయికి ఎదిగిన శ్రీనివాస్ ఎందరో రాజకీయ నేతలకు ఆదర్శంగా నిలిచారన్నారు. శ్రీనివాస్ అంత్యక్రియలను పూర్తి ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ముఖ్యమంత్రి ఆదేశించారు. మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, మాజీ మంత్రి టీ హరీశ్‌రావు తదితరులు ఆయన భౌతికకాయానికి నివాళులర్పించారు. "సీనన్న అని ముద్దుగా పిలుచుకునే నాన్న శ్రీనివాస్ ఇక లేరు. నేను నిన్ను కోల్పోతాను, నాన్న! ఆయన నా తండ్రి, నా గురువు మరియు గురువు. ఎలా పోరాడాలో, ఎలా భయపడకూడదో నేర్పించాడు. మనుషులను ప్రేమించాలని, ప్రజల కోసం జీవించాలని చెప్పారు. డాడీ, మీరు ఎల్లప్పుడూ నాతో మరియు నాలో ఉంటారు" అని అరవింద్ శనివారం ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేశారు. నిజామాబాద్‌లోని వేల్పూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ మూడుసార్లు ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. మాజీ ముఖ్యమంత్రులు ఎం చెన్నారెడ్డి, వైఎస్ రాజశేఖరరెడ్డి మంత్రివర్గంలో మంత్రిగా పనిచేశారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి రెండు పర్యాయాలు అధ్యక్షుడిగా కూడా పనిచేసిన ఆయన 2004, 2009లో పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. అతను 1989 మరియు 1994 మధ్య అప్పటి కాంగ్రెస్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వంలో గ్రామీణాభివృద్ధి మరియు సమాచార మరియు పౌరసంబంధాల మంత్రిగా మరియు 2004 మరియు 2009 మధ్య వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రభుత్వంలో ఉన్నత విద్య మరియు ఇంటర్మీడియట్ విద్య మంత్రిగా పనిచేశారు. రాష్ట్ర విభజన తర్వాత, శ్రీనివాస్ కాంగ్రెస్‌కు రాజీనామా చేసి, జూలై 2, 2015న బి ఆర్ ఎస్ లో చేరారు. ఆ తర్వాత ఆయన రాజ్యసభ సభ్యునిగా చేశారు. అతను క్రమంగా క్రియాశీల రాజకీయాల నుండి విరమించుకున్నాడు మరియు అధికారికంగా పార్టీలో తిరిగి చేరనప్పటికీ, గత సంవత్సరం తిరిగి కాంగ్రెస్‌లో ఉన్నాడు.

## బెజవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబులి

### ఆలయ గౌరవ మర్యాదలతో స్వాగతం పలికిన ఆలయ ఈ ఓ కే ఎస్స్.రామారావు

విజయవాడ,సూర్యా వాస్తవం: కళ్యాణదుర్గం నియోజకవర్గం శాసన సభ్యులు అమిలినేని సురేంద్ర బాబు ఈ రోజు ఉదయం బెజవాడ కనకదుర్గమ్మ అమ్మ వారిని దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో ఆలయ ఈ ఓ. కే ఎస్ రామారావు స్వాగతం పలికి దర్శనం చేయించి అమ్మవారి చిత్రపటాన్ని ఇచ్చి వేద పండితులు ఆశీర్వాదం ఇవ్వడం జరిగింది.



# కేంద్ర మంత్రులుగా ముస్లింలు పనికిరారా..?

### ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలి: బీసీ నాగరాజు డిమాండ్



అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం): దేశంలో 25 కోట్ల కు పైబడి ఉన్న ముస్లింల కు అధికారములో భాగస్వామ్యం వద్దా ఎన్డీఏ లో కీలక భాగస్వామి అయిన చంద్రబాబు ఈ విషయంలో చొరవ చూపాలని ముస్లిం పార్లమెంట్ సభ్యులకు కేంద్ర క్యాబినెట్ లో స్థానం కలిపించే విధంగా కృషి చేయాలనిరాజ్యాంగ పరిరక్షణ సమితి ( వ్యవస్థాపకులు డా.పోతుల నాగరాజు విజ్ఞప్తి చేశారు.భారత రాజ్యాంగ నిర్మాత డా.బి ఆర్ అంబేద్కర్ స్ఫూర్తి దేశంలో ఎక్కడా కనిపించలేదని ఆయన ఆలోచనలు గాని రాజ్యాంగములో పొందుపరిచిన సామాజిక,ఆర్థిక, రాజకీయ సమానత్వం కనుచూపు మేరకు కనిపించే పరిస్థితి లేదన్నారు.దేశంలో ప్రజలందరూ సమానం అని కుల మత ప్రాంతం అనే బేధాలు లేకుండా అందరికీ అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కలిపించే బాధ్యత దేశ ప్రధానమంత్రి గా చేపడతామని రాజ్యాంగము ప్రమాణం చేసిన నరేంద్రమోదీ అమలులో ఎక్కడ ఆవిధమైన స్ఫూర్తి కనపడలేదు. అంటే దేశ ప్రధాని భారత రాజ్యాంగం ప్రకారం పాలన చేపడుతున్నరా లేక వారికి అత్యంత ఇష్టమైన మనుధర్మ సూత్రాలను దేశంలో అమలు చేస్తున్నారా అనే అనుమానం కలుగుతోందన్నారు.దేశంలో ఒక మతాన్ని టార్గెట్ చేసి పరిపాలన చేయడం అనేది చాలా ప్రమాదకరమైన పరిస్థితి కి అవకాశం ఇచ్చిన వారు అవుతారని. దేశంలో ఇప్పటికే సామాజిక అసమానతలు విపరీతంగా కొనసాగుతున్న ఈ సందర్భంలో ప్రజలు అందరూ కూడా తమకు , తమ కులాలకు , తమ జాతుల కు జరుగుతున్న అన్యాయాన్ని అణచివేతను, అవమానాలను అర్థం చేసుకొంటున్నారు. ఇలాంటి వివక్ష ఇలాగే కొనసాగితే భవిష్యత్‌లో ఈ పరిణామాలు దేశ అభివృద్ధికి, దేశ ప్రజల ఐక్యతకు, సంక్షేమకు ప్రమాదం జరిగే అవకాశం ఉంది ఒక దేశ ప్రధాన మంత్రి గాను దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యం తో ఏర్పాటు అయిన ఉమ్మడి అజెండాతో ఏర్పాడిన ఎన్ డి ఎ కూటమి ప్రధాన భాగస్వామ్య పక్షాలు టీడిపి , జె డి యు అధినేత లు ఈ అంశాలను ప్రధానమంత్రి దృష్టి కి తీసుకుని వెళ్లాలని, అదే విదంగా కేంద్ర క్యాబినెట్ లో దళితుల భాగస్వామ్యం కానీ, బలహీన వర్గాల భాగస్వామ్యం కానీ, గిరిజనుల భాగస్వామ్యం కానీ వారి జనాభా నిష్పత్తి ప్రకారం జరగలేదు. ఈ వర్గాలకు కేటాయించిన మంత్రుల శాఖ లు కూడా ప్రాధాన్యత లేని శాఖ లు కేటాయించి నారు అనే చర్చ కూడా నడుస్తున్నది. ఈ తప్పులను సరిదిద్దుకొని పాలన లో ప్రజలందరికి భాగస్వామ్యం ఉంది అనే నమ్మకం కలిగేలా ప్రధానమంత్రి పనిచేయాలని, లేదు నేను మా మాతృ సంస్థ అయిన రాష్ట్రీయ స్వయం సేవక్ చెప్పిన విధంగానే నిర్ణయం తీసుకొంటాము అంటే ఎవ్వరూ ఏమి చేయలేని పరిస్థితి.చివరకు రాజ్యాంగ బద్దంగా పరిపాలన చేస్తేనే ప్రజలు మిమ్మల్ని మీ పాలనను స్మరించు కొంటారు.

## కష్టపడ్డారు.. గుర్తింపు నిస్తాం - అరిఫుల్లా తో లోకేష్



కడప , సూర్య వాస్తవం: మంగళగిరిలో కడప మాజీ డిప్యూటీ మేయర్ అరిఫుల్లా ఐటీ శాఖ మంత్రి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తో ఒక శుభ కార్యక్రమం లో కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్బంగా పార్టీ విజయం పై చర్చినప్పుడు కార్యకర్తలు నాయకులు మిత్ర పక్షాల కార్యకర్తలతో సామాన్వయం చేసుకొని పనిచేసిన తీరు ను కొనియాడారు. కడప జిల్లా లో పార్టీ అపూర్వమైన విజయం సాధించి పూర్వ వైభవాన్ని సంతరించికోందని అందుకు సమిష్టి కృషి కారణమన్నారు. కడపలో పార్టీ కొరకు బాగా కష్టపడ్డారని తగిన సమయం లో తగిన గుర్తింపు ఉంటుందని అరిఫుల్లా కు లోకేష్ భరోసానిచ్చారని ఒక ప్రకటన లో మాజీ డిప్యూటీ మేయర్ అరిఫుల్లా తెలిపారు.


## ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌ని కలసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు




విజయవాడ, సూర్యా వాస్తవం: ఎన్టీఆర్ జిల్లా కలెక్టరుగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన గుమ్మళ్ల సృజన ని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు శనివారం విజయవాడలోని కలెక్టర్ వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో జిల్లాను ప్రగతిపథంలో నిలిపే క్రమంలో తమవంతు కృషి చేస్తామన్నారు. ముఖ్యంగా మైలవరం నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జూలై 1వ తేదీ ఉ.6 గం.లకే ఫించన్లు పంపిణీ మొదలవ్వాలి

### ఫించన్లు పంపిణీలో నిర్లక్ష్యం జరిగితే కఠిన చర్యలు తప్పవు : సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్



విజయవాడ జూన్ 29 (సూర్య వాస్తవం) : రాష్ట్రంలో జూలై 1వ తేదీన ఎన్టిఆర్ భరోసా ఫించన్ల పంపిణీని ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా సక్రమంగా పంపిణీ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.ఫించన్ల పంపిణీపై శనివారం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ జులై 1వ తేదీన 65 లక్షల 18వేల 496 మంది వివిధ ఫించన్ దారులకు గ్రామ,వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా ఇంటింట ఫించన్లు పంపిణీకి సంబంధించి 4 వేల 399.89 కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా ఫించన్ల పంపిణీకి ఇతర విభాగాల సిబ్బంది సేవలను కూడా వినియోగించుకునేలా జిల్లా కలెక్టర్లు ఎంపిడిఓ,మున్సిపల్ కమీషనర్లకు తగు ఆదేశాలు జారీ చేయాలని ఆదేశించారు.ఈప్రభుత్వ మొదటి అత్యంత ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం కావున ఫించన్లు పంపిణీలో ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు లేదా నిర్లక్ష్యానికి అవకాశం ఇవ్వకుండా సక్రమంగా పంపిణీ చేయాలని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ కలెక్టర్లును ఆదేశించారు.జూలై 1వ తేదీన అన్ని గ్రామ,వార్డు సచివాలయాల పరిధిలో ఉదయం 6గం.లకు మొదటి ఫించన్ పంపిణీ జరగాలని ఆయన ఆదేశించారు.ఫించన్ సొమ్ముతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వ్రాసిన లేఖను కూడా ఫించన్ దారులకు తప్పక అందించాలని సిఎస్ స్పష్టం చేశారు. జూలై 1వ తేదీన నూరు శాతం ఫించన్లు పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేసుకుని మొదటి రోజే 95 శాతానికి పైగా పింఛన్లు పంపిణీ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ కలెక్టర్లకు స్పష్టం చేశారు.అలాగే ఫించన్ల పంపిణీ ప్రక్రియను జిల్లా కలెక్టర్లు గంట గంటకూ పర్యవేక్షించాలని ఆదేశించారు. గత ఏప్రిల్,మే,జూన్ మాసాలకు 11 కేటగిరీలలో ఫించన్ దారులకు పెంచిన ఫించన్ మొత్తం బకాయిలను కూడా కలిపి జూలై నెల ఫించన్ 4వేల రూ.లతో కలిపి పంపిణీ చేయాలని సిఎస్ ఆదేశించారు. ఫించన్లు పంపిణీకి సంబంధించి ప్రభుత్వం బ్యాంకులకు విడుదల చేసిన మొత్తాన్ని శనివారం రాత్రిలోగా విత్ డ్రా చేసుకోవాలని సిఎస్ స్పష్టం చేశారు.ఎక్కడైనా ఏ బ్యాంకైనా డబ్బును శనివారం రాత్రికి ఇవ్వలేకుంటే అలాంటి బ్యాంకులు ఆదివారం తెరిచి ఉంచి సంబంధిత ఫించన్ల సొమ్ము మొత్తాన్ని డ్రా చేసి ఇవ్వాలని బ్యాంకులకు స్పష్టం చేశారు.ఇందుకు సంబంధించి సంబంధిత లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్లు(ఎల్డియం)వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ స్పష్టం చేశారు. ఈసమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశి భూషణ్ కుమార్ మాట్లాడుతూ ఫించన్లు పంపిణీకి సంబంధించి ఎన్టీఆర్ భరోసా ఫించన్ పథకం నూతన యాప్ ను పంపడం జరిగిందని దానిని అందరు పింఛన్ పంపిణీ అధికారులు డౌన్లోడ్ చేసుకోవాలని చెప్పారు.ఫింఛన్ల పంపిణీకి గ్రామ,వార్డు సచివాలయాల సిబ్బందితో పాటు అవసరమైన ఇతర విభాగాల సిబ్బందిని కూడా వినియోగించుకోవాలని చెప్పారు. ఈవీడియో సమావేశంలో గ్రామ వార్డు సచివాలయాల డైరెక్టర్ యం.శివ ప్రసాద్ పాల్గొన్నారు. అలాగే వర్చువల్ గా ఆర్థిక శాఖ కార్యదర్శి కెవివి.సత్య నారాయణ,వివిధ జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

## వినగడప కట్టలేరు ధ్వంసమైన బ్రిడ్జి ప్రాంతాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు



తిరువూరు,సూర్యా వాస్తవం :గత వైసిపి ప్రభుత్వం కట్టలేరు బ్రిడ్జి నిర్మాణం చేపడతానని ప్రగల్బాలు పలికి కట్టలేరు కట్టకుండానే పాతాళం లోకి కట్టకట్టుకుపోయింది అని ఎమ్మెల్యే కొలికపూడి పేర్కొన్నారు. అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే బ్రిడ్జి నిర్మాణ పనుల ప్రారంబానికి శ్రీకారం చుట్టనున్నట్లు వెల్లడించారు.ఎమ్మెల్యే వెంట ఉన్న ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వానలే.. వానలు

విజయవాడ జూన్ 29 (సూర్య వాస్తవం) : ఆంధ్రప్రదేశ్‌లో అల్పపీడన ద్రోణి ప్రభావంతో 3 రోజులపాటు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తాయని హెచ్చరించడంతో హోంమంత్రి అనిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆరు జిల్లాల కలెక్టర్లు, డీఆర్వోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు చర్యలకు ఆదేశాలు జారీ చేశారు. హోం మంత్రి అనిత ఏపీ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ పరిశీలన చేశారు.బంగాళాఖాతంలో అల్పపీడన ద్రోణి ప్రభావంతో ఏపీలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, కోనసీమ, ఉభయ గోదావరిజిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు వెల్లడించారు. అలాగే ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, చిత్తూరుజిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే ఉందన్నారు.

సూర్య వాస్తవం
ఆదివారం 30-06-2024
Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.com
అమరావతి
గుంటూరు, ఉమ్మడి కృష్ణా


# ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు ని కలసిన వి.ఒ.ఏలు.

మైలవరం, సూర్యా వాస్తవం: మైలవరం నియోజకవర్గంలోని జి.కొండూరు, మైలవరం మండలాల్లో పనిచేస్తున్న విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు (వి.ఒ.ఏలు) (గ్రామైక్య సంఘాల సహాయకులు) (బుక్ కీపర్లు) (యానిమేటర్లు) శనివారం మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదుని మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడి పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కృష్ణప్రసాదుని వారంతా కలసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ మహాకూటమి అధికారంలోకి రావడంతో పాటు, ఏపీలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బాధ్యతల స్వీకరణ, మైలవరం ఎమ్మెల్యేగా వసంత వెంకట కృష్ణప్రసాదు రికార్డు స్థాయిలో మెజారిటీతో గెలుపొందడంతో వి.ఒ.ఏలు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ విధినిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ప్రభుత్వ లక్ష్యాలను సాధించాలని వారికి సూచించారు. సమర్ధవంతంగా బాధ్యతలు నిర్వర్తిస్తూ పేదరిక నిర్మూలనకు కృషి చేయాలన్నారు. ఏపీ వెలుగు వి.ఒ.ఎల అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు, తదితరులు ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ని కలిశారు.



# పటిష్ట ప్రణాళికతో పెన్షన్ల పంపిణీపై దృష్టిపెట్టండి

## జులై 1 ఉదయం 6 గంటలకే పంపిణీని ప్రారంభించాలి : జిల్లా కలెక్టర్ డా. జి.సృజన



విజయవాడ, సూర్యా.వాస్తవం: రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెరిగిన పెన్షన్ మొత్తాన్ని లబ్ధిదారులకు అందించేందుకు పటిష్ట ప్రణాళికతో, సమన్వయంతో కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన అధికారులను ఆదేశించారు. ఎన్టీఆర్ భరోసా పథకం కింద చేపట్టే సామాజిక భద్రతా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ నగరంలోని క్యాంపు కార్యాలయం నుంచి శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీసీకి కలెక్టర్ సృజన కలెక్టరేట్ నుంచి వర్చువల్‌గా హాజరయ్యారు. లబ్ధిదారులకు వారి ఇళ్లవద్దే పెన్షన్ మొత్తాన్ని అందించే కార్యక్రమం సజావుగా జరిగేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సీఎస్ దిశానిర్దేశం చేశారు. వీసీ అనంతరం కలెక్టర్ సృజన డీఆర్‌డీఏ పీడీ, ఎంపీడీవో, మునిసిపల్ కమిషనర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 1వ తేదీ ఉదయం ఆరు గంటలకు పెన్షన్ పంపిణీని ప్రారంభించి లబ్ధిదారులందరికీ పెన్షన్ మొత్తం అందించేందుకు కృషిచేయాలన్నారు. ప్రజాప్రతినిధులకు ముందుగా సమాచారమిచ్చి రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలన్నారు. జిల్లాలో 2,35,477 మంది పెన్షన్‌దారులకు రూ. 160.53 కోట్ల మేర మొత్తాన్ని అందించాల్సి ఉందని ప్రతి 50 మంది లబ్ధిదారులకు ఒకరు చొప్పున గ్రామ, వార్డు సచివాలయ, ఇతర ప్రభుత్వ ఉద్యోగులను మ్యాపింగ్ చేసినందున.. మొదటిరోజే 99 శాతం మేర పంపిణీ ప్రక్రియను పూర్తిచేసేందుకు కృషిచేయాలన్నారు. పెన్షన్ల పంపిణీ సజావుగా జరిగేలా సిబ్బందికి సరైన విధంగా అవగాహన కల్పించాలన్నారు. లబ్ధిదారులకు ముఖ్యమంత్రి లేఖను అందించడంతో పాటు ఎకనాలెడ్జ్‌మెంట్ తీసుకోవాలన్నారు. హెచ్ఐవీ బాధితులకు డీబీటీ ద్వారా పెన్షన్ మొత్తం అందుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ సృజన తెలిపారు. సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# ఘనంగా కెమెరా దినోత్సవం




ఇబ్రహీం పట్నం, సూర్యా వాస్తవం: ఇబ్రహీంపట్నం మండలంలో యువత ఫోటో గ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో ఘనంగా కెమెరా దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ నల్లమోతు రత్నకుమార్, సెక్రెటరీ, పామర్తి రాంబాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఫోటోగ్రాఫర్లు కేకు తినిపించుకోవడం జరిగింది. కార్యక్రమంలో ప్రెసిడెంట్, మాట్లాడుతూ ఏ ఒక్క ఫోటోగ్రాఫర్ గాని వీడియో గ్రాఫర్ గాని ఇబ్బంది పడకుండా ప్రోగ్రామ్స్ చేసుకోవాలని, స్టూడియోలో దిగే ఫోటోలు విషయంలో అందరూ ఒకే రేటు తీసుకోవాలని లేకపోతే చిన్న చిన్న సమస్యలు వస్తాయని, అలాంటి సమస్యల రాకుండా చూసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో, చిన్న, నాగ చారి, కాసిం, కే. రమేష్, రాజశేఖర్, పెద్దబాబు, నాగమల్లేశ్వరరావు, నరసింహ రావు. తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి బకాయిలను వెంటనే విడుదల చేయాలి

తిరువూరు, సూర్యా వాస్తవం: ఉపాధి బకాయిలను వెంటనే విడుదల చేయాలని వ్యవసాయ, కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు నాగరాజు డిమాండ్ చేశారు. విస్సన్నపేటలో ఉపాధి పని ప్రాంతంలో కూలీలతో ధర్నా నిర్వహిస్తూ ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఎనిమిది వారాలుగా ఉపాధి కూలీల డబ్బులు ప్రభుత్వం చెల్లించడం లేదని కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి బకాయిలను వెంటనే రిలీజ్ చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలు గత 50 రోజులుగా ఉపాధి పనికే వస్తున్న కూలీల జీవన భృతి కష్టంగా మారిందని కావున ప్రభుత్వం వెంటనే ఉపాధి కూలీల వేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధి సంఘ సభ్యులు ఝాన్సీ రమాదేవి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# స్మైల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ఆరోగ్యశ్రీ, ఇ.హెచ్.ఎస్. సేవలు ప్రారంభం

జగ్గయ్యపేట,సూర్యా వాస్తవం : జగ్గయ్యపేట పట్టణంలో బస్టాండ్ వద్దగల స్మైల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ఆరోగ్యశ్రీ సేవలు, ఇ.హెచ్.ఎస్. సేవలను జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ యాజమాన్యం డా. సందీప్, డా. వెంకట్, డా. అవినాష్, హాస్పటల్ సిబ్బంది, రిటైర్డ్ ఉద్యోగులు మరియు ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.








# వీసీ రాజీనామా.. విద్యార్థుల సంబరాలు

విజయవాడ జూన్ 29 (సూర్య వాస్తవం) : ఆంధ్రా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పీవీజీడీ ప్రసాద్ రెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. గవర్నర్?కు తన రాజీనామా లేఖను పంపారు. నాలుగు సంవత్సరాలుగా ఏయూ వీసీగా కొనసాగుతున్న ప్రసాద్ రెడ్డి.. తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో వీసీ ప్రసాద్ రెడ్డి రాజీనామా ఆసక్తిని కలిగించింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో వీసీగా నియమితులైన ప్రసాద్ రెడ్డి.. అప్పటి అధికార పార్టీ నేతలకు అనుకూలంగా పనిచేశారన్న విమర్శలను ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో వైస్ ఛాన్సలర్‌ను మార్చాలని నిర్ణయించిన ప్రభుత్వం ఆ మేరకు సాయంత్రం లోపు రాజీనామాను ఇవ్వాలని కోరింది. ఈ నేపథ్యంలోనే వీసీ ప్రసాద్ రెడ్డి రాజీనామా చేశారు.

# మతసామరస్యం కాపాడేందుకు పడుతున్న తపనకుఅభినందన



విజయవాడ జూన్ 29 (సూర్య వాస్తవం) : ప్రముఖ దర్శకుడు రాజమౌళి తండ్రి , ప్రముఖ సినీ రచయిత (బజరంగీ భాయిజాన్ బాహుబలి, ఆర్.ఆర్.ఆర్), రాజ్యసభ సభ్యులు విజయేంద్ర ప్రసాద్ మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యాలయానికి వచ్చారు. మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫారూఖ్ షిబ్లీ కుల మతాలకు అతీతంగా చేస్తున్న సేవలు, మతసామరస్యం కాపాడేందుకు పడుతున్న తపనను అభినందించారు. ఈ సందర్భంగా ఫారూఖ్ షిబ్లీ ఆధ్వర్యంలో ఎం.హెచ్.పి.ఎస్ వారు చేసిన సేవలలో భాగంగా దసరా సమయంలో కనకదుర్గమ్మ వారి ఆలయం వద్ద మజ్జిగ పంపిణీ గానీ, అయ్యప్ప భక్తుల భిక్ష సద్ది, అలాగే రంజాన్ నెలలో ఉపవాస దీక్షలు విరమణలను గుర్తు చేసుకున్నారు టీడీపీ అధికారంలోకి రావటానికి మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి చేసిన కృషి అభినందనీయం అని అన్నారు. ఈ సందర్భంగా ఫారూఖ్ షిబ్లీ మాట్లాడుతూ మా సంస్థ ద్వారా మత సామరస్యాన్ని రానున్న రోజుల్లో గల్లి నుండి ఢిల్లీ వరకు మా శక్తి మేర వ్యాప్తి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా వారిని దుశ్శలువతో ఘనంగా సత్కరించింది వారికి కలాన్ని బహుకరించారు.

# వృద్ధునికి ట్రై సైకిల్ పంపిణీ



జగ్గయ్యపేట,సూర్యా వాస్తవం: ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, పొట్టి శ్రీరాములు సేవా ట్రస్ట్ చైర్మన్ బొగ్గవరపు వెంకట రాజారావు శనివారం వత్సవాయి గ్రామంలో జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మాజీ మంత్రివర్యులు నెట్టెం రఘురాం మరియు మాజీ ఎమ్మెల్సీ తొండపు జనార్ధన్ సమక్షంలో వృద్ధునికి రూ.10,000 విలువైన ట్రైసైకిల్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల ప్రముఖ నాయకులు వడ్లమూడి రాంబాబు, జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం కార్యవర్గ కమిటీ సభ్యులు పెరుమాళ్ళ మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి శ్రీనివాస్ మృతికి బూరగడ్డ వేదవ్యాస్ సంతాపం

మైలవరం, సూర్యా వాస్తవం: ఉమ్మడి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీమాజీ అధ్యక్షుడు మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ మృతి పట్ల. బూరగడ్డ వేద వ్యాస్ సంతాపం తెలిపారు. ఆయన తనకు ఎంతో ఆప్తుడు అని అన్నారు. తాను శాసనసభ్యులుగా ఉన్న సమయంలో ఆయనతో సన్నిహిత సంబంధాలు ఉండేవని తెలిపారు. 1989లో ఆయన మంత్రిగా ఉన్న సమయంలో నియోజకవర్గం కు తీసుకొచ్చి అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు జరిపించామన్నారు. చివరి వరకు ఆయిన కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో పనిచేసారని తెలిపారు.ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపం తెలుపుతూ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.



## లక్డీకపుల్ వాసవి ఆసుపత్రిలో దారుణం

హైదరాబాద్ జూన్ 29 (సూర్య వాస్తవం) : హైదరాబాద్ లక్డీకపుల్ వాసవి ఆసుపత్రిలో కార్డియాలజీ విభాగంలో కాత్ ల్యాబ్ టెక్ ఇంచార్జిగా కుంభం కనకారెడ్డివని చేస్తున్నాడు. శుక్రవారం ఉదయం ఆసుపత్రికి మద్యం సేవించి వచ్చాడని కనకారెడ్డిని నర్సింగ్ ఇంచార్జి శాంతి. చితకబాది, అవమాన పరిచింది. కనకారెడ్డి శనివారం తెల్లవారుజామున అనుమానస్పద మృతి చెందాడు. కనకారెడ్డిని ఆసుపత్రి నుండి పంపించామని, అతనికి ఏమి జరిగినా తమకు సంబంధం లేదంటూ శుక్రవారమే భార్యకు ఆసుపత్రి యాజమాన్యం మెసేజ్ చేసింది. కనకారెడ్డి మృతికి ఆసుపత్రి యాజమాన్యమే కారణమంటూ బంధువుల ఆరోపించారు. వాసవి ఆసుపత్రి ముందు మృతదేహంతో ఆందోళనకు దిగారు. ఆసుపత్రి యాజమాన్యం పై చర్యలు తీసుకొని న్యాయం చేయాలంటూ డిమాండ్ చేసారు.

## ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరిస్తాం



హైదరాబాద్ జూన్ 29 (సూర్య వాస్తవం) : ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరిస్తూ ప్రజలకు అండగా ఉంటామని మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెంట్రి రమా సురేష్ రెడ్డి అన్నారు. శనివారం మంథని పట్టణంలోని చైతన్యపురి కాలని లో చిన్న వర్షానికే రోడ్డు పై నీరు నిల్వ ఉంటుంది అని తెలుసుకొని తక్షణమే మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి,స్థానిక కౌన్సిలర్ గుండా విజయ లక్ష్మి పాప రావు తో కలిసి ఆ ప్రాంతాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ పెంట్రి రమా సురేష్ రెడ్డి సందర్శించారు. చైతన్య పురి వార్డు ప్రజలు చిన్న వర్షానికే ఈ ప్రదేశాలలో జలమయంగా మారుతుందని దీనివల్ల అనేక రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తాయని ఈ సమస్యను పరిష్కరించాలని చైర్పర్సన్ కు అక్కడి ప్రజలు వినతి పత్రం అందజేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన మున్సిపల్ చైర్ పర్సన్ అతి త్వరలో ఈ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ కొట్టే పద్మ - రమేష్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## రూపాయల కోసం ఆటో డ్రైవర్ దారుణ హత్య

హైదరాబాద్ జూన్ 29 (సూర్య వాస్తవం) : హైదరాబాద్‌లో దారుణం వెలుగులోకి వచ్చింది. 10 రూపాయల కోసం ఆటో డ్రైవర్ దారుణ హత్యకు గురయ్యాడు. రూ.10 చెల్లించే విషయంలో ఓ ప్రయాణికుడు తీవ్ర వాగ్వాదం తర్వాత ఆటో డ్రైవర్‌ను తీవ్రంగా కొట్టాడు. దీంతో చికిత్స పొందుతూ ఆటో డ్రైవర్ గురువారం ఆసుపత్రిలో మరణించాడు. ఈ ఘటనకు సంబంధించి సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. పరారీలో ఉన్న గుర్తు తెలియని ప్రయాణికుడిని పట్టుకోవడానికి పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.వట్టెపల్లి ప్రాంతానికి చెందిన ఆటో డ్రైవర్ మహ్మద్ అన్వర్ (39) జూన్ 12న చార్మినార్ వద్ద ఓ ప్రయాణికుడిని తన ఆటోలో ఎక్కించుకుని షంషీర్‌గంజ్‌లో దింపాడు. షంషీర్‌గంజ్ చేరుకున్న తర్వాత, ప్రయాణీకుడు రూ.10 చెల్లించాడు, అయితే అన్వర్ మరో రూ.10 చెల్లించాలని డిమాండ్ చేశాడు. దీంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగి ఘర్షణకు దారితీసిం ది. ప్రయాణికుడు అన్వర్‌ను దూషించడమే కాకుండా కనికరం లేకుండా తీవ్రంగా కొట్టాడు. ఇది గమనించిన స్థానికులు సంఘటనా స్థలానికి చేరుకోవడంతో ప్రయాణికుడు అక్కడి నుంచి పరారయ్యా డు. స్థానికులు అన్వర్‌ను సమీపంలోని పోలీస్‌స్టేషన్‌కు తరలించగా, పోలీసులు ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీంతో పోలీసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## ఒడిశా రథ జాతరకు 315 ప్రత్యేక రైళ్లు

భువనేశ్వర్ జూన్ 29 (సూర్య వాస్తవం) : ఒడిశాలో జులై 6 నుంచి 19 వరకు 315 స్పెషల్ ట్రెయిన్స్ నడుపనున్నారు. పూరీ నుంచి ఈ ప్రత్యేక రైళ్లు నడుపనున్నారు. వీటిని రథ జాతర కోసం నడుపనున్నారు. రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఈ విషయాన్ని ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాంఝీ, ఆయన డిప్యూటీలైన కనక్ వర్ధన్ సింగ్ దేవ్, ప్రవతి పరింద లకు శుక్రవారం న్యూఢిల్లీలో సమావేశం సందర్భంగా తెలిపారు.పర్వదినం వేళ 15 వేల మంది భక్తుల కోసం వసతి కూడా కల్పించనున్నట్లు రైల్వే మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈస్ట్ కోస్ట్ రైల్వే నడిపే ఈ ప్రత్యేక రైళ్లు బాదంపహాడ్, రూర్కేలా, బలేశ్వర్, సోనెపూర్, దాస్ పల్లా, జగన్నాథ్ రోడ్, సంబల్ పూర్, కేందుఝర్ గఢ్, పారాదీప్, భద్రక్, అంగుల్, గునుపూర్, బంగిడిపోసి వంటి వివిధ స్టేషన్లలో ఆగుతాయి. గుండిచా జాతర, సంధ్యా దర్శనం, బహుదా జాతర, సునావేష, రథ జాతర అధర్పణ వంటి ఆచార కార్యక్రమాలకు ఈ ప్రత్యేక రైళ్లు నడుపనున్నారు.

## ఆర్మీ యుద్ధ విన్యాసాల్లో ఐదుగురు జవాన్లు మృతి

లడఖ్ జూన్ 29 (సూర్య వాస్తవం) : లడఖ్ లో ఇండియన్ ఆర్మీ యుద్ధ విన్యాసాల్లో అపశృతి చోటుచేసుకుంది. ఆర్మీ యుద్ధ ట్యాంక్ నదిని దాటుతుండగా.. నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరగడంతో కొట్టకుపోయింది. ఈ ఘటనలో యుద్ధ ట్యాంక్ తోపాటు ఐదుగురు జవాన్లు నీటిప్రవాహంలో కొట్టుకుపోయినట్లు ఆర్మీ ఉన్నతాధికారులు తెలిపారు.లడఖ్ లోని నియోమా-చుషుల్ ప్రాంతంలోని లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్ (ఎల్ఏసి) సమీపంలో దౌలత్ బేగ్ ఓల్డీ ప్రాంతంలో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది.ఐదుగురు సైనికులతో ట్యాంక్ నదిని దాటుతుండగా ఆకస్మిక వరదల కారణంగా మునిగిపోయింది. అధికారులు తెలిపారు. సంఘటన సమయంలో ట్యాంక్‌లో ఒక జేసీఓ, 4 జవాన్లతో సహా ఐదుగురు సైనికులు ఉన్నారు. ఒకరి ఆచూకీ లభించింది.

## తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన యాంటీ డ్రగ్స్ యాడ్‌కు దర్శకత్వం వహించిన సంజీవ్ రెడ్డి

హైదరాబాద్ జూన్ 29 (సూర్య వాస్తవం) : డ్రగ్స్ రహిత సమాజం కోసం తెలంగాణ ప్రభుత్వం మరిన్ని పటిష్టమైన చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే తెలంగాణ యాంటీ నార్కొటిక్స్ బ్యూరో కోసం యాంటీ డ్రగ్ యాడ్ ను తయారుచేసింది. మెగాస్టార్ చిరంజీవి నటించిన ఈ యాడ్ కు దర్శకత్వం వహించారు యంగ్ డైరెక్టర్ సంజీవ్ రెడ్డి. ఈ యాడ్ ఇటీవలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రిలీజైంది. ఈ యాడ్ ను టామాడ మీడియా ఎగ్జిక్యూట్ చేసింది. మెగాస్టార్ చిరంజీవి ఈ యాడ్ గురించి ట్వీట్ చేస్తూ డ్రగ్స్ వ్యతిరేక ప్రచారంలో భాగమైనందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. వచ్చేవారం నుంచి ఈ యాడ్ ను తెలంగాణలోని ప్రతి థియేటర్ లో ప్రదర్శించబోతున్నారు. డ్రగ్స్ కు బానిస కావడం వల్ల యువత తమ బంగారు భవిష్యత్తు ఎలా పాడుచేసుకుంటున్నారో ఈ యాడ్ లో ఆకట్టుకునేలా తెరకెక్కించారు సంజీవ్ రెడ్డి. డ్రగ్స్ అమ్మేవారు, కొనేవారిపై చర్యలు తీసుకుంటూనే డ్రగ్స్ కు బానిసైన వారికి చేయూత అందించి, వారిని మళ్లీ మంచి మార్గంలో పెట్టేందుకు తెలంగాణ యాంటీ నార్కొటిక్స్ బ్యూరో ఎలాంటి సపోర్ట్ అందిస్తుందో ఈ యాడ్ లో ఎఫెక్టివ్ గా చూపించారు సంజీవ్ రెడ్డి. ఈ సందర్భంగా దర్శకుడు సంజీవ్ రెడ్డి స్పందిస్తూ - ఎవరి సినిమాలు చూస్తూ పెరిగి సినిమా ఇండస్ట్రీకి రావాలి అనుకున్నానో ఆ పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి గారు భాగస్వామి అయిన తెలంగాణ ప్రభుత్వ యాంటీ డ్రగ్ థియేట్రికల్ యాడ్ లో నేనూ ఒక భాగమైనందుకు, ఇక చాలు ఈ జన్మ కి అనిపిస్తుంది. కానీ, మళ్ళీ ఈ కోరికలకు అంతే ఉండదు. అని అన్నారు. అల్లు శిరీష్ హీరోగా "ఏబీసీడీ" సినిమా, రాజ్ తరుణ్ తో "అహ నా పెళ్లంట" అనే వెబ్ సిరీస్ రూపొందించిన సంజీవ్ రెడ్డి...ప్రస్తుతం విక్రాంత్, చాందినీ చౌదరి జంటగా "సంతాన ప్రాప్తిరస్తు" అనే సినిమాను తెరకెక్కిస్తున్నారు.



## మంచికి మారుపేరు.. సేవకు ప్రతిరూపం



గోదావరిఖనిప్రతినిధి జూన్ 29 (సూర్య వాస్తవం) : సాధారణ నిరుపేదకుటుంబంలో పుట్టి కష్టపడి ఉన్నత చదువులు చదువుకొని కష్టాన్ని నమ్ముకుని అంచలంచలుగా పైకి ఎదిగి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో తమ వ్యాపారరంగాన్ని తీసుకపోతున్న యువకుడు, మంచికి మారుపేరు సేవకు ప్రతిరూపం నిరుపేదలకు నిరాశ్రాయులకు నిరంతరం సహాయం చేయడంతో పాటు వారికి అండగాఉంటున్న వ్యాపారవేత్త కోట కుమార్, వాసుందర విజ్ఞానికా వికాస మండలి వార్షికోత్సవాల సందర్భంగా వివిధ రంగాల సేవలందిస్తున్న తరుణంలో కోట కుమార్.కి వ్యాపారంగ పరంగా అవార్డు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగాకోటకుమార్. మాట్లాడుతూవసుంధర విజ్ఞానిక వికాసమండలి సమస్త సమాజంలోతమకంటూ ప్రత్యేక పేరు చాటుకున్నదని నేడు హైదరాబాదులోరవీంద్ర భారతిలోవివిధ రంగాల విద్యా వైద్య వ్యాపారంసామాజిక రంగంలోఇతర రంగాలలో సమాజానికి పాటుపడుతున్న వారిని ఎంపిక చేసి అవార్డులు ప్రకటించడం శుభ పరిణామం అని ఇందులో భాగంగా వ్యాపార రంగం సంబంధించి నాకు అవార్డు ఇవ్వడం శుభ పరిణామం అని వసుంధర విజ్ఞాన వికాస మండల కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కేకే గ్రూప్ మరియు అక్షరా గ్రూప్ వారికి అన్ని రకాలుగా అండగా ఉంటుందని అన్నారు. ఎవరు ఏ రంగంలో ఉన్న సమాజానికి మన వంతు సహాయం నిరంతరం కొనసాగించాలని ఎంతోమంది నిరుపేదలు నిరాశ్రయులు మనకు కంటికి కనపడుతూనే ఉంటారని కావున మన వంతు బాధ్యత సమాజంలో అట్టడుగు ఉన్నటువంటి నిరుపేదలకు అనాథలకు నిరాశ్రయులకు అభాగ్యులకు అందరికీ సహాయం అందించే విధంగా ఉండాలని అన్నారు.

## బ్రాహ్మణపల్లిలో కమ్యూనిటీ కాంటాక్ట్ పోలీస్

గోదావరిఖనిప్రతినిధి జూన్ 29 (సూర్య వాస్తవం) : అంతర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్రాహ్మణ పల్లి గ్రామం లో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు.శనివారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జిల్లాఅంతర్గంపోలీస్ స్టేషన్ పరిధిలోగలబ్రాహ్మణ పల్లి గ్రామంల రామగుండంపోలీస్ కమిషనర్ఎం.శ్రీనివాస్. అదేశాల మేరకు.గోదావరిఖని ఏసిపి ఎం.రమేష్ పర్యవేక్షణలో రామగుండం సీఐ అజయ్ బాబు అంతర్గా ఎస్ఐ వెంకట్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించడమైనది. నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించి గ్రామంలో తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏసీపీ. మాట్లాడుతూ....ప్రజలరక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని , గ్రామంలో కొత్త వ్యక్తులు, నేరస్తులు,షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకుసమాచారం అందించాలని కోరారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని,యువత చెడు అలవాట్లకుగంజాయి, మద్యం,డ్రగ్స్ లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దనిసూచించారు. కాలనీ లోఎలాంటిసమస్యలున్నా తమ దృష్టికి తీసుకరావాలనిలేదా సమస్యలుంటే100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు.సైబర్ నేరాలు,రోడ్డు ప్రమాదాల నివారణ, ఆత్మ హత్యలు, లైంగిక వేదింపులు, గంజాయి వంటి సమాజాన్ని పట్టి పీడిస్తున్న దురాచారాల పై మరియు వివిధ చట్టాలపై ప్రజలను చైతన్యం చేస్తూ మరియు షీ టీమ్, డయల్ 100 గురించి అవగాహన కల్పించడనీ జరిగింది.ఈ కార్యక్రమం లోరామగుండం సీఐఅజయ్.బాబు, గోదావరిఖని1టౌన్ ఇన్స్పెక్టర్.ఇంద్రసేనరెడ్డి, గోదావరిఖని 2 టౌన్ఇన్స్పెక్టర్ రవీందర్, అంతర్గం ఏస్.ఐ వెంకట్, రామగుండంఎస్ఐ సతీష్. గోదావరిఖని ఎస్ఐలు రమేష్, ప్రసాద్. పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు హాజరైనారు.

## కమిషనరేట్ వ్యాప్తంగా పదవి విరమణ పొందిన వివిధ పోలీస్ అధికారులకు సన్మానం

హైదరాబాద్ జూన్ 29 (సూర్య వాస్తవం) : ఏఎస్సైలు, ఒక హెడ్ కానిస్టేబుల్ మరియు ఒక జూనియర్ అస్సిస్టెంట్. పోలీసు అధికారుల కు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికిన కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి కరీంనగర్ కరీంనగర్ కమిషనరేట్‌లో అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్స్‌గా పనిచేస్తూ, పదవీకాలం ముగిసిన నలుగురు ఏఎస్సై లు,బాపు రెడ్డి స్పెషల్ బ్రాంచ్ కాశెట్టి కిషన్, పి విజేందర్ ఆర్మ్ రిజర్వు విభాగం, ఎన్ లింబా, బి బాల్ రెడ్డి, ఎం. ఎ. ముతాలిబ్ జూనియర్ అసిస్టెంట్ సుదీర్ఘ కాలం పోలీసు శాఖకు సేవలందించి శనివారం నాడు పదవి విరమణ పొందారు. కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలు నందు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి మాట్లాడుతూ ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ అనివార్యమన్నారు. ఎన్నో సవాళ్లతో కూడుకుని వున్న పోలీస్ ఉద్యోగం సంపూర్ణంగా చేసి పదవి విరమణ పొందడమే గొప్ప విజయం అన్నారు. ఇంతకాలం సేవలందించగలిగారంటే కుటుంబ సభ్యుల సహకారం కూడా ఎంతో ఉందన్నారు. పదవి విరమణ పొందుతున్న అధికారులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. అనంతరం పదవి విరమణ పొందుతున్న అధికారులకు కమిషనర్ చేతుల మీదుగా పూలమాలవేసి శాలువాతో సత్కరించారు. వారికి జ్ఞాపికలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మీనారాయణ , రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి వెల్ఫేర్, కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్సై మామిడి సురేందర్, ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.




## గిద్దలూరు నుంచి తిరుమలకు పాదయాత్ర నిర్వహించిన టిడిపి నాయకులు...

హైదరాబాద్ జూన్ 29 (సూర్య వాస్తవం) : బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యేగా బీసీ జనార్దన్ రెడ్డిని ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించారు. అనంతరం బీసీ జనార్దన్ రెడ్డికి క్యాబినెట్లో రోడ్ల భవనాల శాఖ మంత్రిగా మంత్రి పదవి వచ్చిన సందర్భముగా సంజామల మండలం గిద్దలూరు గ్రామానికి చెందిన టిడిపి యువ నాయకుడు బత్తుల వెంకట ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ టిడిపి కార్యకర్తలు అభిమానులు కలిసి 100 మంది గిద్దలూరు గ్రామం నుండి పాదయాత్రగా బయలుదేరి తిరుమల వెంకటేశ్వర స్వామి వరకు చేరుకొని శనివారం నాడు వెంకటేశ్వర స్వామిని బత్తుల వెంకట ప్రతాప్ రెడ్డి తో పాటు మీసేవ రామయ్య, గ్రామ టిడిపి కార్యకర్తలు అభిమానులు కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినందున బనగానపల్లె నియోజకవర్గం అన్ని విధాలుగా రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అభివృద్ధి చేస్తారని టిడిపి యువ నాయకుడు భత్తుల వెంకట ప్రతాపరెడ్డి తెలిపారు.

## ఆదిలాబాద్ మాజీ ఎంపీ రమేష్ రాథోడ్ కన్నుమూత

అదిలాబాద్, జూన్ 29 (సూర్య వాస్తవం) : ఆదిలాబాద్ మాజీ ఎంపీ రమేష్ రాథోడ్ కన్నుమూశారు. శుక్రవారం అర్ధరాత్రి ఉట్నూర్‌లోని తన నివాసంలో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో హుటాహుటీన కుటుంబసభ్యులు జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించాలని వైద్యులు సూచించారు. దీంతో కుటుంబసభ్యులు ఆయనను హైదరాబాద్‌కు తరలిస్తుండగా.. మార్గమధ్యంలో తుది శ్వాస విడిచారు. ఆయన మృతి పట్ల పలువురు నేతలు సంతాపం ప్రకటించారు.మాజీ ఎంపీ రమేష్ రాథోడ్‌ను పార్టీ నుంచి టీపీసీసీ సస్పెండ్ చేయడంతో.. ఆయన కూడా కాంగ్రెస్‌ను కాదనుకున్నారు. లోక్‌సభ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీకి గుడ్‌బై చెప్పిన రమేశ్‌రాథోడ్.. బీజేపీలో చేరిపోయారు. రమేష్ రాథోడ్ 2009లో ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. రమేష్ రాథోడ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాథోడ్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నని బండి సంజయ్ పేర్కొన్నారు.

## టీచర్ కు స్టూడెంట్స్ ట్రీట్ మెంట్

ఖమ్మం, జూన్ 29 (సూర్య వాస్తవం) : మద్యం సేవించి ఉపాధ్యాయ వృత్తికే కలంకాన్ని తెచ్చాడో ప్రబుద్ధుడు. తాగిన మైకంలో విద్యార్థులను దూషించడంతో స్థానికుల తరగతి గదిలో బంధించారు. స్థానికంగా కలకలం సృష్టించిన ఈ సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చోటు చేసుకుంది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం ఇల్లందులపాడు ప్రాథమిక పాఠశాలలో మద్యం సేవించి పాఠశాల విధులకు హాజరయ్యాడు. సుధాకర్ అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు మద్యం మత్తులో క్లాస్ రూమ్‌లోకి వచ్చి, విద్యార్థుల పట్ల ఉపాధ్యాయుల దురుసుగా ప్రవర్తించాడు. దీంతో విద్యార్థులు తల్లిదండ్రులకు ఫిర్యాదు చేశారు. ఆగ్రహంతో ఊగిపోయిన స్థానికులు స్కూల్‌కు వచ్చి తరగతి గదిలో బంధించి తాళం వేశారు విద్యార్థులతో తల్లిదండ్రులు స్థానికులు. విద్యార్థులను మంచి మార్గంలో నడిపించవలసిన ఉపాధ్యాయుడే మద్యం సేవించి ఉపాధ్యాయ వృత్తికే కలంకాన్ని తెచ్చాడు. తాగిన మత్తులో విద్యార్థులను దూషించి స్థానికుల చేత తరగతి గదిలో బంధించారు. ఇల్లందులపాడు ప్రాథమిక పాఠశాలకు ఒకే ఒక ఉపాధ్యాయుడు సుధాకర్. ఐదు తరగతులకు ఒకడే బోధిస్తున్నాడు. ఆ ఒక్కడు కూడా సక్రమంగా హాజరు కాకపోగా, నిత్యం మద్యం సేవించి రావడం, ఇష్టం వచ్చినట్లు విద్యార్థులను దూషిస్తున్నాడు. మద్యం సేవించి రావడం దురదృష్టకరం. మద్యం సేవించి పాఠశాలకు హాజరైన ఉపాధ్యాయుడు సుధాకర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని స్థానికులు డిమాండ్ చేశారు.

## సునీతా విలిమయ్స్ ఎప్పుడొస్తారు..

న్యూయార్క్, జూన్ 29 (సూర్య వాస్తవం) : ఈ నెల ప్రారంభంలో ప్రముఖ ఆస్ట్రోనాట్ సునీతా విలియమ్స్ ఆమె కొలీగ్ బుచ్ విల్ మోర్ ఇద్దర్నీ నాసా స్పేస్‌కి పంపించిందన్న విషయం గుర్తుందా..? నిజానికి ఆటంకాలతోనే మొదలైన వాళ్ల ప్రయాణం ఇప్పుడు ఆందోళనకరంగా మారింది. అసలు ఆమె భూమిపైకి ఎప్పుడొస్తారన్న క్లారిటీ రావట్లేదు. నాసా కూడా ఆమె తిరుగు ప్రయాణంపై ఆ రోజొస్తారు.. ఈ రోజొస్తారని చెబుతున్నారే తప్ప?పూర్తి స్థాయిలో స్పష్టత ఇవ్వడం లేదు . భారత సంతతికి చెందిన వ్యోమగామి సునీతా విలియమ్స్ రోదసి యాత్ర ఇది మూడోసారి.అయితే వాళ్ల మిషన్ కేవలం 8 రోజులు మాత్రమే అంటే జూన్ 13 తిరిగి భూమికి రావాల్సి ఉంది. కానీ అలా జరగలేదు. ఆ తర్వాత వాళ్లిద్దరూ జూన్ 26న తిరుగు ప్రయాణం అవుతారని నాసా చెప్పింది.. కానీ మళ్లీ అదే సమస్య స్టార్ లైనర్ స్పేస్ క్రాఫ్ట్‌లో మరోసారి సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వారి ప్రయాణం వాయిదా పడినట్టు నాసా ప్రకటించింది.

## 18 నుంచి డీఎస్సీ షెడ్యూల్...

హైదరాబాద్, జూన్ 29 (సూర్య వాస్తవం) :తెలంగాణలో 11,062 టీచర్ పోస్టుల భర్తీకి నిర్వహించనున్న డీఎస్సీ పరీక్షల షెడ్యూలును విద్యాశాఖ జూన్ 28న ప్రకటించింది. దీనిప్రకారం జులై 18 నుంచి ఆగస్టు 5 వరకు డీఎస్సీ పరీక్షలు నిర్వహించనున్నారు. తొలిసారిగా కంప్యూటర్ ఆధారిత (సీబీఆర్‌టీ) విధానంలో రోజుకు రెండు షిఫ్టుల్లో డీఎస్సీ పరీక్షలు నిర్వహించనున్నారు.ప్రకటించిన షెడ్యూలు ప్రకారం జులై 18న మొదటి షిఫ్ట్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ పరీక్ష, సెకండ్‌షిఫ్ట్‌లో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ పరీక్ష జరగనున్నాయి. జులై 19 నుంచి 22 వరకు వివిధ మాధ్యమాల ఎస్జీటీ పరీక్షలు నిర్వహించనున్నారు. జులై 20న ఎస్‌జీటీ, సెకండరీ గ్రేడ్ ఫిజికల్, స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్షలు నిర్వహించనున్నారు.

# ప్రజలకు సరైన వైద్యం అందించండి

## -నార్పల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

నార్పల, సూర్య వాస్తవం: వివిధ ఆరోగ్య సమస్యలతో వచ్చే ప్రజలకు ఆరోగ్య కేంద్రంలో సరైన వైద్యం అందించాలని శింగనమల నియోజకవర్గం శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ వైద్యధికారులను ఆదేశించారు. మండల కేంద్రమైన నార్పల లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే శ్రావణి శ్రీ వైద్యశాలలో కొన్ని వైద్య సేవా విభాగాలు ను పరిశీలించారు.స్కానింగ్ యంత్రం ఉండి కూడా సంబంధించిన వైద్యులు లేరనీ దీంతో గర్భవతులు జిల్లా కేంద్రంకి వెళ్లి పరీక్షలు చేయించుకుని వస్తున్నారన్నారు. అలాగే రోగులకు ఇచ్చే మందు మాత్రలు సరిపడా రావడం లేదని,అదనంగా మందుల అవసరం ఉందన్నారు.కాన్పు కు వచ్చిన తరువాత తల్లి,బిడ్డలకు ఇచ్చే కిట్లు అందడం లేదు. సెలైన్ సీసాలు అందుబాటులో లేవు. వీటన్నింటి గురించి సంబంధించిన అధికారులు కు నివేదికలుపంపాలన్నారు. ఎమ్మెల్యే శ్రావణి శ్రీ వైద్య సిబ్బంది తో మాట్లాడుతూ డయేరియా వ్యాధి,సీజనల్ వ్యాధుల చికిత్స కు అవసరమైన వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు.వైద్య శాలలో అంబులెన్స్ ఎల్లవేళలా అందుబాటులో ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే శ్రావణి శ్రీ ఆదేశించారు. ఈకార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఆలం నరసా నాయుడు, టిడిపి నాయకులు విజయకుమార్ బాబు,ప్రతాప్, రంగారెడ్డి,తిప్ప న్న,చంద్రబాబు ,జనసెన



నాయకులు రామకృష్ణ,తుపాకులభాస్కర్ఎంపిడిఓ రాముదు,పంచాయితీ కార్యదర్శి అశ్వర్తమ నాయుడు,వైద్యులు ప్రవీణ్ కుమార్,వైద్యసిబ్బందిబాలాజీ,అక్కులప్ప తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా 2190 కేసులు పరిష్కరించబడినవి

కడప ,సూర్యా వాస్తవం: జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, న్యూఢిల్లీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ , అమరావతి వారి ఆదేశానుసారంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 29-06-2024 వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడినది. జిల్లా వ్యాప్తంగా 22 బెంచీలు ఏర్పాటు చేయడం జరిగినది. కడప నందు 6, ప్రొద్దుటూరు నందు 4, రాజంపేట నందు 1, రాయచోటి నందు 4, బద్వేల్ నందు 2, పులివెందుల, కమలాపురం, జమ్మలమడుగు, లక్కిరెడ్డిపల్లి, మైదుకూరు నందు ఒక్కొక్క బెంచిని ఏర్పాటు చేయడం జరిగినది. రాజంపేట మూడవ అదనపు జిల్లా కోర్టుకు సంబంధించిన కేసులు కడప ఆరవ అదనపు జిల్లా కోర్టు (ఫ్యామిలీ కోర్టు) బెంచ్ నందు జరుపబడును. రైల్వే కోడూరు కోర్టుకు సంబంధించిన కేసులు కడప ఎక్సైజ్ కోర్టు బెంచ్ నందు జరపబడును. రాజంపేట మెజిస్ట్రేట్ కోర్టుకు సంబంధించిన మరియు నందలూరు కోర్టుకు సంబంధించిన కేసులు కడప ఫస్ట్ అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు బెంచ్ నందు జరుపబడును. సిద్ధవటం కోర్టుకు సంబంధించిన కేసులు బద్వేలు జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టు నందు బెంచ్ నందు జరపబడును. ఈ సందర్భంగా జరిగిన ఒక కార్యక్రమంలో జి. శ్రీదేవి అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా కక్షి దారులను కోరినారు. ఈ కార్యక్రమంలో గౌరవ మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎల్. వెంకటేశ్వరరావు, నాల్గవ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.దినబాబు, ఆరవ అదనపు జిల్లా న్యాయమూర్తి షేక్ ఇంతియాజ్ అహ్మద్, ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు, సీనియర్ సివిల్ జడ్జ్ ఎస్.ప్రవీణ్ కుమార్, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్ కే.ప్రత్యూష కుమారి, ఎక్సైజ్ కోర్టు జడ్జ్ జె.హేమ స్రవంతి , ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి జె.నందిని , రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె.భార్గవి, జి. గుర్రప్ప బార్ ప్రెసిడెంట్ కడప, సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు, కక్షిదారులు, బ్యాంక్ అధికారులు, ఇన్సూరెన్స్ అధికారులు, పత్రికా విలేకరులు మొదలగొను వారు పాల్గొన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి కోర్టు నందు ఉన్న ఎంవిఓపి నంబర్:415/2019 కేసు నందు 49,00,000/- మొత్తమునకు వాది అయిన




జె.అమ్మని మరియు ఇతరులు మరియు ప్రతివాది అయిన బజాజ్ అలయన్స్ ఇన్సూరెన్స్ కంపెనీ వారు జాతీయ లోక్ అదాలత్ నందు రాజీ కాబడినారు. ఈ కేసులో వాది తరపున న్యాయవాది జీవి చలపతి, ప్రతి వాది తరపున న్యాయవాది డి.రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. జాతీయ లోక్ అదాలత్ లో న్యాయమూర్తులు మరియు లోక్ అదాలత్ మెంబెర్స్, కక్షిదారులు వారి వారి న్యాయవాదులతో సంప్రదింపులు జరిపి వారి వారి కేసులను పరిష్కరించుకోవడం జరిగినది. మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగినది. జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు రాజీ అయ్యే విధంగా కృషి చేసినందులకు గాను న్యాయవాదులకు, రెవెన్యూ సిబ్బందికి, పోలీసు అధికారులకు, వైద్య అధికారులకు, పత్రికా సిబ్బందికి, డిస్టిక్ పబ్లిక్ రిలేషన్ అధికారులకు, రవాణాశాఖ అధికారులకు, ఇన్సూరెన్స్ అధికారులకు, బ్యాంకు అధికారులకు, చిట్ ఫండ్ అధికారులకు, లేబర్ డిపార్ట్మెంట్ అధికారులకు, మున్సిపల్ సిబ్బందికి, బిఎస్ఎన్ఎల్ అధికారులకు, ఏపీఎస్పీడీసీఎల్ అధికారులకు, పత్రికా విలేకరులకు, ఆల్ ఇండియా రేడియో కడప వారికి, రవాణాశాఖ అధికారులకు, ఎక్సైజ్ అధికారులకు, రైల్వే శాఖ అధికారులకు, అడ్వకేట్ క్లర్కు లకు, అగ్రికల్చరల్ అధికారులకు మరియు మిగతా శాఖల అందరికీ జి. శ్రీదేవి, అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప మరియు ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అభివృద్దే ప్రభుత్వ ఆశయం

## -కింగ్ మేకర్ రూపానంద రెడ్డి,ఎమ్మెల్యే

రైల్వేకోడూరు( సూర్య వాస్తవం) : రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే ముఖ్యమని టిడిపి ఇన్చార్జి కింగ్ మేకర్ ముక్కా రూపానంద రెడ్డి,ఎమ్మెల్యే అరవ శ్రీధర్ లు అన్నారు. శనివారం రైల్వేకోడూరు మండలంలోని రాఘవ రాజుపురం వద్ద ఉన్న టిడిపి కార్యాలయము నందు ప్రత్యేక విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఇటీవల విజయవాడలోని సెక్రటేరియట్ నందు జాతీయ అధ్యక్షులు,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షులు ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లను ప్రత్యేకంగా కలిసి రైల్వేకోడూరు నియోజకవర్గ అభివృద్ధి పై దాదాపు అరగంట పాటు చర్చించినట్లు వారు వెల్లడించారు. ముఖ్యంగా గాలేరు నగరి, బైపాస్, పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేసేందుకు శ్రీకారం చుట్టినట్టు వారు పేర్కొన్నారు. ముఖ్యంగా ఆదర్శ నియోజకవర్గంగా రైల్వేకోడూరును తీర్చిదిద్దడమే మా ప్రభుత్వ ముఖ్య లక్ష్యం అని అన్నారు. ఎవరు ఎన్ని అనుకున్నా విజయ బావుట ఎగురవేసి అభివృద్ధి చేసి చూపించి ప్రజల మన్ననలను పొందుతామని వారు పేర్కొన్నారు. పూర్తిస్థాయిలో రాజకీయాలకు తావు లేకుండా పార్టీలకు అతీతంగా పనిచేసి రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ముందు ఉంచుతామని వారు అన్నారు. అదేవిధంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించి పక్కా గృహాలు కట్టించే దిశగా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. అలాగే రైల్వే కోడూరు



నియోజకవర్గ ప్రజల అవసరాలను తీరుస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తో పాటు ముక్కా సాయి వికాస్ రెడ్డి,కట్టా గుండయ్య నాయుడు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవి కుమార్ రాజు,గడికోట సుబ్బరాయుడు, క్రైస్తవ యువజన సంఘం సభ్యులు పాలెం భాను,రత్నం, సాల్మన్ కూటమి జనసేన బిజెపి తెలుగుదేశం పార్టీల పాల్గొన్నారు.

# శ్రీ అచలానంద ఆశ్రమం ను సందర్శించిన మాజీ మంత్రి

ఖాజీపేట సూర్య వాస్తవం :కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గం పరిధిలోని బ్రహ్మంగారి మఠం మండలంలో గల తోట్లపల్లి గ్రామము లో వెలసిన శ్రీ అచలానంద ఆశ్రమంను శనివారం రోజున మాజీమంత్రి వర్యులు డాక్టర్ డి.యల్ రవీంద్రారెడ్డి సతీసమేతంగా సందర్శించారు. ఆశ్రమ పీఠదిపతి శ్రీ విరజానందస్వామి వారికి ఆహ్వానం పలికి దైవాహిక అంశాలు మరియు బ్రహ్మంగారి చరిత్రను వారికి బోదించారు అనంతరము నూతనముగా నిర్మిస్తున్న ఆశ్రమ భవనము గురించి నిత్య అన్నదానము లోని వంటగదిని పరిశీలించారు ఈ సందర్భంగా డి.యల్ దంపతులను అభిమానులు నాయకులు శాలువా కప్పి పూల మాలల తో సత్కరించారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు శ్రీనువాసుల రెడ్డి పోలిరెడ్డి మాజీ జడ్పీటీసీ సభ్యుడు డీటీ మురళి రెడ్డి శ్రీ వీరబ్రాహ్మ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చంద్ర శేఖర్ మరియు డి.యల్ యువసేన సభ్యుడు కోటయ్యగారి గురు మోహన్ మరియు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.com
రాయలసీమ
కడప, అనంతపురం, చిత్తూరు

# ఘనంగా ఊంజల్ సేవ



నారాయణవనం , సూర్య వాస్తవం: నారాయణవనం మండలంలోని శ్రీ పద్మావతి దేవి సమేత శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ఊంజల్ సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా వేంకన్న స్వామి ఉత్సవమూర్తిని పంచతీర్థాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకించారు. పట్టువస్త్రాలు, బంగారు ఆభరణాలు, పలు రకాల పుష్పాలతో అలంకరించి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు.

# దళితుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బండారు



నార్పల, సూర్య వాస్తవం: సింగనమల శాసన సభ్యురాలు బండారు శ్రావణ శ్రీ నార్పల పర్యటన సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు సమావేశమై పలు సమస్యలపైన ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించారు. నార్పల లోని ఎస్సీబాలికల సాంఘిక సంక్షేమ వసతి గృహం ప్రహరీగోడ నిర్మించాలని ఎమ్మెల్యే వివరించారు. కాంపౌండ్ పూర్తిగా శిథిలావమైపోయిందని నిర్మించాలని వారు ఎమ్మెల్యే కి సూచించారు. నార్పల క్రాస్‌లో అంబేద్కర్ విగ్రహ నిర్మాణం కొరకు గతంలోస్థలం కేటాయించి అనుమతి కూడా వచ్చింది వాటిని పరిష్కరించి నిర్మాణం చేయాలని వారు కోరారు. మండలంలోని దళితులు వివాహాది శుభ కార్యాలు, సమావేశాలు నిర్వహించుకోవడం కోసం ఒక అంబేద్కర్ భవనాన్ని నిర్మించాలని కోరారు. ఈ విషయమై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి మీ యొక్క పనులను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సింగనమల ఇంచార్జ్ రంగాపురం పుల్లప్ప, కార్యదర్శి రాజు, ప్రసాదు, గంగయ్య నారాయణ ,రమణ లక్ష్మీనారాయణ, గోపాలు ఎమ్మార్పీఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన విద్యనభ్యసించాలి



ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): ప్రతి విద్యార్థి విలువలతో కూడిన విద్యనభ్యసించాలని లేపాక్షి కళాశాల ప్రధానాచార్యులు ఆర్. రామచంద్రారెడ్డి సూచించారు. శనివారం లేపాక్షి డిగ్రీ కళాశాల ఫేర్వెల్ డే వేడుకలను స్థానిక బొల్లవరంలోని గోల్డన్ పార్క్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రధానాచార్యులైన ఆర్. రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతో పాటు విలువలు, క్రమశిక్షణ శ్రద్ధ వహించాలన్నారు. కళాశాల కరస్పాండెంట్ జి.వి. రాఘవ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అధ్యాపకులు చెప్పిన పాఠ్యాంశాలను చక్కగా అవగాహన చేసుకొని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని తెలిపారు. కళాశాల డైరెక్టర్ లోకేశ్వర రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువును నిర్లక్ష్యం చేయకుండా, స్వాతంత్ర్య నాయకుల స్ఫూర్తితో ముందుకు సాగాలని తెలిపారు. అనంతరం యూనివర్సిటీ, పట్టణ స్థాయిలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు అంద చేశారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రములు అలరించాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# టీటీడీ సేవలకు ఆధార్ అనుసంధానం



తిరుపతి, సూర్య వాస్తవం::టీటీడీ ఆన్లైన్ సేవలకు ఆధార్ లింక్ చేసేలా అడుగులు పడుతున్నాయి. ఇదే విషయమై ఈవో శ్యామల రావు తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలో (యు ఐఎన్ డి ఐ) అధికారులతో సమావేశమయ్యారు. టీటీడీ దర్శనం, వసతి, ఆర్జిత, శ్రీవారి సేవలను ఆన్లైన్ ద్వారా భక్తులు బుక్ చేసుకుంటున్నారు. అయినప్పటికీ దళారుల బెడద తప్పడం లేదు. ఆధార్ లింక్ ద్వారా మోసాలను అరికట్టేందుకు సాధ్యాసాధ్యాలు పరిశీలించాలి అని టీటీడీ ఐటీ అధికారులకు ఈవో సూచించారు.

# పారిశుధ్యం, అక్రమ కట్టడాల విషయంలో అధికారులు సక్రమంగా విధులు నిర్వహించాలి - ఎమ్మెల్యే




ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): పారిశుధ్యం, అక్రమ కట్టడాల విషయంలో అధికారులు సక్రమంగా విధులు నిర్వహించాలని ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి తెలిపారు. శనివారం స్థానిక పురపాలక సంఘం కార్యాలయం నందు కౌన్సిల్ సమావేశ భవనంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎక్స్ అఫీషియో మెంబర్ గా ముందుగా బాధ్యతలు స్వీకరించారు. పలువురు కౌన్సిలర్లు ఆయనకు స్వాగతం పలికారు. ముందుగా మాజీ కౌన్సిలర్ శ్రీరామ ఓబులేసు మరణానికి కౌన్సిలర్ అందరు రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం ప్రకటించారు. అనంతరం ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి మాట్లాడుతూ అధికారులు విధి నిర్వహణలో అలసత్వం వీడాలని సూచించారు. అధికారులు విధి నిర్వహణలో అలసత్వం తగదని, కౌన్సిల్ సభ్యులను అధికారులు గౌరవించాలని వివరించారు. పట్టణంలో పారిశుద్యం అధ్వాన్నంగా ఉందని అధికారులు వెంటనే పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలో పారిశుధ్యం అధ్వాన్నంగా ఉందని, అధికారులు ప్రత్యేక దృష్టి సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. టిపిఓ మునిరత్నం పనితీరు సరిగా లేదని పద్ధతి మార్చుకోవాలని సూచించారు. అతనిపై ఫిర్యాదులు ఎక్కువగా ఉన్నాయని తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా మురళి గౌస్, ఇర్ఫాన్ భాషా, చరిత, వెంకటసుబ్బారెడ్డి, కమలా బాషా, టిపిఓ మునిరత్నం డబ్బులు ఇవ్వనిదే ఏ పని చేయడని వారు ఆరోపించారు అక్రమంగా కట్టడాలు కడుతున్న వాటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇంతవరకు ఒక్క కట్టడాన్ని కూడా కూల్చి వేయలేన్నారు. ఎమ్మెల్యే వరద మాట్లాడుతూ , కౌన్సిల్ సభ్యులు వార్డులో సమస్యల గురించి చెబితే అధికారులు వెంటనే స్పందించాలన్నారు. వాటికి పరిష్కార మార్గం చూడాలన్నారు. అధికారులు ప్రతి పనిని పరిశీలించి ఏది అవసరమైతే వెంటనే వాటిని పరిశీలించి ఆ సమస్యలు వెంటనే పరిష్కరిం చాలన్నారు. ప్రజల కోసం ప్రభుత్వము అధికారులు పనిచేస్తారన్నారు మున్సిపాలిటీ కూడా ప్రజా ప్రయోజనాల కోసమే పని చేయాలన్నారు సమావేశ భవనం రీ సౌండ్ వస్తుందని నీరు కారుతున్నాయని ఎందుకు సరిగా నిర్మించలేదని ఆయన అధికారం ప్రశ్నించారు పారిశుధాన్ని మెరుగుపరిచేందుకు చెత్త కసువు వేసేందుకు స్థలాలను పరిశీలించాలన్నారు. కౌన్సిలర్లు ఏదైనా చెబితే అధికారులు ఫోన్ ఆఫ్ చేసుకోకుండా వెంటనే రిసీవ్ చేసుకోవాలన్నారు. వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. అవినీతి అధికారులపై ఏవైనా ఆరోపణలు రుజువులు ఉంటే వెంటనే తన దృష్టికి రాత మూలంగా తీసుకొని రావాలని సూచించారు. ప్రభుత్వానికి తెలియజేసి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ మున్సిపాలిటీలో అవినీతి తావు లేకుండా పనులు చేయాలన్నారు. ఇకనైనా అందరూ తీరు మార్చుకోవాలని హితవు పలికారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్లు బంగారు మునిరెడ్డి, ఖాజామోహిద్దీన్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# టూ టౌన్ ప్రాంతంలో రౌడీ అల్లరి మూకల ఆటలను అరికట్టండి

- ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బ్రతుకుతున్న ఆ ప్రాంత ప్రజలు
- లా అండ్ ఆర్డర్ ను సమర్థవంతంగా నిర్వహించలేని ఎస్ఐని తక్షణమే సస్పెండ్ చేయాలి
- రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి డిమాండ్



కడప బ్యూరో సూర్య వాస్తవం : కడప నగరంలోని టూ టౌన్ ప్రాంతంలో రౌడీ అల్లరి మూకలు మత్తు పదార్థాలను సేవించి ప్రజలపై నిత్యం దాడులకు, దౌర్జన్యాలకు తెగబడుతున్నారని అలాంటి వారిని నివారించడంలో ఆ ప్రాంత పోలీసులు ఎస్సై పూర్తిగా విఫలం చెందారని ప్రజలకు రక్షణ కల్పించలేని ఎస్సైని తక్షణమే సస్పెండ్ చేయాలని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం రాత్రి మండి బజార్ వీధిలోని శారదా నిలయం స్కూల్ దగ్గర అల్లరి మూకలు చేసిన దాడిలో గాయపడిన చాను (డ్రైవర్ 50 సం) వారి కుమారుడు శంషావలి 14 సం చావు తప్పి గాయాలతో బ్రతికి కడప సర్వజన ఆసుపత్రి (రిమ్స్) నందు చికిత్స పొందుతున్న వారిని తన కార్యకర్తలు మడగలం ప్రసాద్, విజయ్ కుమార్ తో కలసి ఆయన పరామర్శించారు. అనంతరం రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ టూ టౌన్ ప్రాంతంలో మత్తు పదార్థాలు మద్యం, గంజాయి ఇతరం అధికంగా లభ్యం అవుతాయని, వాటిని సేమించిన అల్లరి మూకలు నిత్యం అల్లర్లు, దాడులు, దౌర్జన్యాలు, అరాచకాలు, అల్లర్లను సృష్టిస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందుల పాలు చేస్తూ ఉంటారని, వారిని ఆ విధంగానే కొంతమంది స్వార్థ రాజకీయ నాయకులు పెంచి పోషిస్తూ వచ్చారని, ఇంత జరుగుతున్నా ఆ ప్రాంత పోలీసులు ఎస్సై ముడుపుల మత్తులో మొద్దు నిద్రలో ఉంన్నరని, కనుకనే అల్లరి మూకలకు పోలీసులు అన్న, ప్రజాప్రతినిధులన్న ఏమాత్రం భయం లేదని ఆయన తెలిపారు. నాటి అసమర్థత నాయకత్వమే ఇందుకు ప్రధాన కారణమని ప్రస్తుత నూతన పాలకులు సమర్థవంతమైన పాలనతో పోలీస్ వ్యవస్థను గాడిలో పెట్టడంతో పాటు, అల్లరి ముకలను ఉక్కు పాదంతో అణచివేస్తారని, శాంతిభద్రతలను పరిరక్షిస్తారని, సామాన్య ప్రజలకు రక్షణగా ఉంటారని ఆకాంక్షిస్తూ, దాడికి పాల్పడిన వారిని అటెంటు మర్డర్ కింద కేసు నమోదు చేసి చట్టపరంగా వారిని శిక్షించాలని ఆయన కోరారు.

# మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాషాను కలిసిన సయ్యద్ మెహతా బేగం



రైల్వే కోడూరు( సూర్య వాస్తవం) : మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాషాను మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి సయ్యద్ మెహతాజ్ బేగం,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముస్లిం మైనారిటీల సమస్యలను షాజహాన్ అన్న దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, అలాగే అన్నమయ్య జిల్లాలోని వక్ఫ్ ఆస్తులను సంరక్షించి వాటిని ముస్లిం సమాజానికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దాలని అన్నను కోరామని ఆమె తెలిపారు. ఎమ్మెల్యే షాజహాన్ భాషా సానుకూలంగా స్పందించి వక్ఫ్ ఆస్తిలోని సంరక్షిస్తామని, అది కేవలం ముస్లిం సమాజానికి చెందినవనీ వాటిని ముస్లిం సమాజం యొక్క అభివృద్ధి కోసం ఉపయోగపడే విధంగా చేస్తామని తెలియజేశారని ఆమె అన్నారు. అలాగే ఎన్నికల్లో పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి తెలుగుదేశం పార్టీని ముస్లిం సమాజంలో తీసుకెళ్లడంలో ముఖ్యపాత్ర పోషించిన సయ్యద్ మెహతాజ్ బేగం ని అభినందించారు. కష్టపడ్డ కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అన్యాయం చేయదని వాళ్లకు తగిన బాధ్యతలు అప్పజెప్పితారని మదనపల్లి శాసన సభ్యులు షాజహాన్ బాషా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిక్రియ దంపతులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వర్చువల్ ఇంటర్వ్యూలో ఉద్యోగాలకు ఎంపికైన ఎస్సారైటీ విద్యార్థులు



ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): స్థానిక సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు శనివారం కళాశాలలో జరిగిన వర్చువల్ ఇంటర్వ్యూలో ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ పాండురంగన్ రవి తెలిపారు. విశాఖపట్టణానికి చెందిన ప్రముఖ కంపెనీ టాలెంట్ రెడ్ వారు 2020-24 విద్యా సంవత్సరంలో బిటెక్ మరియు ఎంబిఏ పాసైన వారికి బిజినెస్ డెవలెపేమెంట్ అసోషియేట్, లీడ్ జనరేషన్ ఉద్యోగాల కొరకు వర్చువల్ గా నిర్వహించిన ఇంటర్వ్యూలలో సిఎస్ఈ నందు మౌనిక, శ్రావణి, నాగార్జున, లహరి, ఈసిఈ లో షేక్ ఇమ్రాన్ బాష, కౌసల్య, ఈఈఈ నందు జమిరా బాష, చంద్ర ప్రశాంత్, వెంకట మంజు నాథ, సివిల్ లో షేక్ మహమ్మద్ షమీర్, మరియు ఎంబిఏ నందు శరతికుమార్ లు ఉద్యోగాలు ఎంపికయ్యారని వివరించారు. ఎంపికైన వారికి ఏడాదికి 3.6 లక్షల వేతనం ఇవ్వబడుతుందని ట్రైనింగ్, ప్లేస్మెంట్ ఆఫీసర్ సునిల్ తెలిపారు. మొత్తం 11 మంది విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భముగా ఛైర్మెన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమారరెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి, వైప్ ప్రిన్సిపాల్ వేంకటేశ్వరరెడ్డి, హెచ్ఓడి లు ఉద్యోగాలు సాధించిన వారివి అభినందించారు.

# ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి



ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి సూచించారు. స్థానిక శ్రీరాములపేటలోని డాక్టర్ కటారు బాలరాజు వారి చర్మవ్యాధుల ఆసుపత్రిని ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది ఎమ్మెల్యే ను సన్మానించారు. ఎమ్మెల్యే వరదరాజురెడ్డి మాట్లాడుతూ ఈ ఆసుపత్రి ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి తెదేపా పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి ప్రముఖ వైద్యులు డాక్టర్ నాగదస్తగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ ప్రవేశాల ప్రచార పోస్టర్ల ఆవిష్కరణ - ఎమ్మెల్యే పుట్ట



మైదుకూరు, సూర్య వాస్తవం : ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదుకూరు ప్రిన్సిపాల్ డాక్టర్ పి నారాయణ రెడ్డి డిగ్రీ ప్రథమ సంవత్సర ప్రవేశ ప్రచార పోస్టర్లను మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ చే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తమ కళాశాల పూర్వ విద్యార్థులు 9.95% ఆర్. ఆయేషా, 9.78% స్వరూప యోగి వేమన యూనివర్సిటీ ప్రథమ మరియు ద్వితీయ స్థానంలో యూనివర్సిటీ టాపర్స్ గా నిలిచారని అలాగే ప్రథమ సెమిస్టర్ కు సంబంధించిన కే సుజిత పదికి పది పాయింట్లు తో యూనివర్సిటీ స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించారని ప్రిన్సిపాల్ డాక్టర్ పి నారాయణ రెడ్డి తెలియజేశారు. ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్ ప్రిన్సిపాల్ నీ అధ్యాపకుల ఎమ్మెల్యే అభినందించారు. అలాగే మైదుకూరు పట్టణ పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి విద్యార్థులు మంచి భవిష్యత్ కు మంచి క్రమ శిక్షణ, స్కిల్ హబ్ గల ఏకైక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదుకూరు లో చేరవలసిందిగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుభాన్ సాహెబ్ అంగ్లధ్యాపంలో రాధారావు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పివి కృష్ణారెడ్డి ఆర్ ఆర్ సి ప్రోగ్రాం ఆఫీసర్ ఐవా రెడ్డి జంతు శాస్త్ర అధ్యాపకులు నరసింహారావు వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు చెన్న రాయుడు ఆర్థిక శాస్త్ర అధ్యాపకులు సుబ్బరాయుడు తెలుగు అధ్యాపకురాలు అనురాధ లక్ష్మీ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలి

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): సీజనల్ వ్యాధుల పట్ల, డయేరియా విషయంలో ప్రజలు జాగ్రత్త వహించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ నాగరాజు తెలిపారు. శనివారం పట్టణ పరిధిలోని సంజీవనగర్ నందు డయేరియా కాంపెయిన్ మరియు సీజనల్ వ్యాధుల గురించి వైద్య సిబ్బంది ర్యాలీ మరియు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ నాగరాజు మాట్లాడుతు రెండు నెలలు అనగా జూలై 1వ తేది నుండి ఆగష్టు 31 వ తేది వరకు స్టాప్ డయేరియా క్యాంపైన్ జరుగుతుందని 5సంవత్సరముల లోపల పిల్లలను గుర్తించి వారికి డయేరియా ఏమైన వుందేమో చూసి వారికి ఒఆర్ఎస్ పాకెట్ మరియు జింక్ మాత్రలు వాడాలని, పిల్లలలో డయేరియా రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి, పిల్లలలో ఎక్కువగా డయేరియా కేసులు వుంటే దగ్గరలోని ఆసుపత్రికి వెళ్లాలని తల్లిదండ్రులందరు తమ పిల్లలకు బేదులు వుంటే మా సిబ్బందికి చెప్పాలని వివరించారు. అలాగే సీజనల్ వ్యాధుల గురించి వివరిస్తూ ప్రస్తుతం వర్షాకాలం కావున నీరు నిల్వ వుండటం వలన దోమలు ఎక్కువగా వుంటాయని వాటి వలన మలేరియా, డెంగు వ్యాధులు వస్తాయి కావున నీరు నిల్వ లేకుండా చేసుకోవాలని, ఇంటి పరిసరాలు శుభ్రంగా వుంచుకోవాలని, దోమలు కుట్టకుండ దోమ తెరలు మరియు రేపలంట్స్ వాడాలని, జ్వరం వస్తే వెంటనే దగ్గరలోని ఆసుపత్రికి వెళ్లి రక్త పరీక్షలు చేసుకొని తగిన చికిత్స తీసుకొని ఆరోగ్యంగా వుండాలని సూచించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ శివప్రసాద్ రెడ్డి, డాక్టర్ దినేష్, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ వెంకటరెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్స్ వెంకటేశ్వర్లు, శోభా రాణి, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు, సిఓ లు సుబ్బారెడ్డి, నాగజ్యోతి పాల్గొన్నారు.



# సినిమా

## కల్కి పార్ట్-2 కూడా ఉంటుందన్న అశ్వినీదత్




ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టిస్తోంది 'కల్కి 2898 ఏడీ'. ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం రెండు రోజుల్లో రూ.298.5 కోట్లు వసూలుచేసింది. రూ.500 కోట్లు నేడో, రేపో దాటడం ఖాయమైపోగా, రూ.1000 కోట్ల వైపు వడివడిగా అడుగులు వేస్తుందని సినీవర్గాలు అంచనా వేస్తున్నాయి. 'కల్కి' విజయపథంలో నడుస్తున్న సందర్భంగా చిత్ర నిర్మాత అశ్వనీదత్ మీడియాతో మాట్లాడారు. ప్రభాస్, అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్, దీపిక పదుకొణె వంటి అగ్రతారలపై ఉన్న నమ్మకంతోనే 'కల్కి'ప్రాజెక్ట్ మొదలుపెట్టడానికి కారణమని తెలిపారు. ముఖ్యంగా నాగ్ అశ్విన్ విజువలైజేషన్‌కు హ్యాట్సాఫ్ చెప్పాలన్నారు. మహానటి' చేసిన తర్వాత ఎంత పెద్ద సినిమా అయినా తీయగలడన్న నమ్మకం కలిగింది. అదే మా అమ్మాయిలకు చెప్పా. అతడు ఏ సబ్జెక్ట్ చెప్పినా వద్దని చెప్పకుండా ముందుకువెళ్లమని చెప్పా. కల్కి' చూసిన సినీ పెద్దలంతా నాగ్ అశ్విన్ టేకింగ్‌ను మెచ్చుకుంటున్నారు. అమితాబ్ పాత్ర విషయంలోనూ నాగీ అనుకున్నది అనుకున్నట్లుగా తీశాడు. ప్రచార కార్యక్రమాల్లో ఆయన నా కాళ్లకు నమస్కారం పెట్టడంతో ఒక్కసారిగా షాకయ్యా. ఇక కృష్ణుడి పాత్రకు ముందుగా ఎవరినీ అనుకోలేదు. అందుకే సినిమాలోనూ ఆ పాత్ర ముఖాన్ని రివీల్ చేయలేదు. ఈ మూవీ మొదలుపెట్టే ముందు లెజెండరీ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావుతో మాట్లాడాం. ఆయన కొన్ని చక్కటి సూచనలు చేశారు. అవి సినిమాకు హెల్ప్ అయ్యాయి. ఇక బుజ్జి కాన్సెప్ట్ అంతా నాగ్ అశ్విన్‌దే. సుప్రీం యాస్కిన్ పాత్ర కోసం తొలుత కమల్‌హాసన్‌ను అనుకోలేదు. అర్జునుడిగా విజయ్ దేవరకొండ సహా మిగిలిన వాళ్లందరినీ మొదటినుంచే అనుకున్నాం. సినిమా కథా చర్చల్లో ఉండగానే రెండు భాగాలుగా చేయాలన్న ఆలోచన వచ్చింది. ఎప్పుడైతే కమల్‌హాసన్ ఇందులో భాగం అయ్యారో అప్పుడే రెండు భాగాలు చేయాలని కచ్చితంగా నిర్ణయం తీసుకున్నాం. కల్కి పార్ట్-2కు సంబంధించి కొంతమేర చిత్రీకరణ పూర్తయింది. కొన్ని కీలక సన్నివేశాలు, వీఎఫ్ఎక్స్ పనులు పూర్తి చేయాల్సి ఉంది. అందుకు ఏడాదిపైనే పట్టొచ్చు. రెండో భాగం విడుదలపై ప్రస్తుతానికి ఎలాంటి తేదీ అనుకోలేదు. వచ్చే ఏడాది ఇదే సమయానికి రావచ్చు. 'కల్కి2' వరకే కథ అనుకున్నాం. పార్ట్-3గురించి ఇంకా ఏమీ అనుకోలేదన్నారు. మా టీమ్ అంతా విజయాన్ని ఆస్వాదిస్తోంది. సినిమా షూటింగ్ సమయంలో ఆర్థికంగా ఎలాంటి ఇబ్బందీ పడలేదు. సినిమా కోసం రూ.600 కోట్లు పెట్టే ధైర్యం ఇచ్చింది ప్రభాస్, కమల్, అమితాబ్ బచ్చన్‌లే. సెకండాఫ్‌లో కమల్‌హాసన్ పాత్ర కచ్చితంగా బీభత్సం సృష్టిస్తుంది. ఆయన నటన గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇన్నేళ్ల కెరీర్‌లో నాతో కలిసి పనిచేసిన నటీనటులు, టెక్నీషియన్‌లకు ఎప్పటికీ రుణపడి ఉంటానని అశ్వినీదత్ అన్నారు.

## నా పెళ్లికి రండి సార్

### మోడీని ఆహ్వానించిన వరలక్ష్మీ శరత్ కుమార్



ప్రధాని మోదీని పెళ్లికి ఆహ్వానించారు నటి వరలక్ష్మీశరత్‌కుమార్. దీనికి సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకున్నారు. గత కొన్ని రోజులుగా వరలక్ష్మి టాలీవుడ్, కోలీవుడ్ ప్రముఖులను తన పెళ్లికి ఆహ్వానిస్తున్నారు. ఇప్పటికే సినీ ప్రముఖులను ఆమె స్వయంగా వెళ్లి పిలిచారు. తాజాగా కుటుంబ సమేతంగా వెళ్లి ప్రధానిని ఆహ్వానించారు. ఈ ఫొటోలను వరలక్ష్మి ఎక్స్‌లో షేర్ చేస్తూ మోదీకి థ్యాంక్స్ చెప్పారు. ప్రధానిని కలవడం ఆనందంగా ఉందన్నారు. ఆయన బిజీ షెడ్యూల్‌లో కూడా తమతో మంచి సమయం గడిపినట్లు తెలిపారు. చాలా గౌరవంగా ఉందన్నారు. ఈ సందర్భంగా శరత్‌కుమార్‌కు కూడా ఆమె ధన్యవాదాలు చెప్పారు. సీనియర్ నటుడు శరత్‌కుమార్ కుమార్తెగా వెండితెరకు పరిచయమైనా తన వైవిధ్యమైన నటన, విలన్ పాత్రలతో వరలక్ష్మి ఆకట్టుకుంటున్నారు. ప్రముఖ గ్యాలరిస్ట్ నికోలయ్ సచ్‌దేవ్‌తో త్వరలోనే పెళ్లి పీట లెక్కబోతున్నారు. దాదాపు ఏడేళ్లు ప్రేమించుకున్న వీళ్లిద్దరూ ఇటీవలే నిశ్చితార్థం చేసుకున్నారు. పెళ్లి సింపుల్‌గా చేసుకుంటున్నా రిసెప్షన్ మాత్రం చెన్నైలో గ్రాండ్‌గా చేసుకోనున్నట్లు తెలుస్తోంది.

### అ సోయగం హంసకి ప్రతిరూపం ఈ వయ్యారి..



8 మే 1995న తమిళనాడులోని ఈరోడ్‌లో జన్మించింది అందాల తార ఐశ్వర్య మీనన్. ఈమె కుటుంబం కేరళలోని చేంద మంగళని చెందినది. తమిళనాడులోని ఈరోడ్‌లో వెల్లలార్ మెట్రిక్యులేషన్ స్కూల్‌లో పాఠశాల విద్యను అభ్యసించింది ఈ ముద్దుగుమ్మ. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ నుండి ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్ పట్టా పొందింది ఈ బ్యూటీ. బాలాజీ మోహన్ దర్శకత్వంలో కథలిల్ సోదప్పువదు యెప్పడి అనే తమిళ చిత్రంతో చలనచిత్ర అరంగేట్రం చేసింది ఈ వయ్యారి. తర్వాత తమిళ రొమాంటిక్ డ్రామా చిత్రం యాపిల్ పెన్నేలో తొలిసారిగా కోమలవల్లి అనే పేరుతో కథానాయకిగా నటించింది. 2013లో రమేష్ దర్శకత్వంలో దావసల అనే చిత్రంలో కథానాయకిగా కన్నడ ప్రేక్షకులకు పరిచయం అయింది ఈ వయ్యారి భామ.

# ఆరోగ్యం

## ఒంట్లో కొవ్వు కరిగించడానికి కసరత్తులు చేయక్కర్లేదు..



నేటి గజిబిజి జీవనశైలి కారణంగా వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ ఊబకాయంతో బాధపడుతు న్నారు. ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలంటే బరువు అదుపులో ఉండాలి.దీంతో బరువు తగ్గడం కోసం కొందరు రకరకాల తిప్పలు పడు తుంటారు. బరువు తగ్గాలంటే ఆహారం, వ్యాయామం అన్నీ తప్పని సరి. అలాగే శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుకోవడం కూడా చాలా ముఖ్యం. ముఖ్యంగా ఇంట్లో తయారుచేసిన ఆహారాన్ని తినడం ద్వారా సహజ పద్ధతుల్లో శరీర బరువును సులభంగా తగ్గించుకోవచ్చు. రోజువారీ ఆహారంలో కొన్ని రకాల కూరగాయలను ఉంచుకోవడం వల్ల బరువు అదుపులో ఉంచుకోవచ్చంటున్నారు ఆరోగ్య నిపుణులు. అటువంటి వాటిల్లో ముఖ్యమైనది సొరకాయ. ఇందులో 92 శాతం నీరు ఉంటుంది. ఈ కూరగాయలలో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ కూడా అధికంగా ఉంటాయి. రోజూ ఉదయం ఖాళీ కడుపుతో సొరకాయ రసాన్ని తాగితే శరీరంలోని అదనపు కొవ్వు ఇట్టే కరిగిపోతుంది. చాలా మంది కాకరకాయ పేరు వినగానే ముఖం చిట్లిస్తారు. నిజానికి ఇందులో పీచుపదార్థాలు ఎక్కువగా ఉంటుంది. యాంటీఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి. మధుమేహం, హృద్రోగులు బరువు తగ్గాలనుకుంటే క్రమం తప్పకుండా కాకరకాయలను ఆహారంలో తీసుకోవాలి. ఇది కొవ్వును కరిగించడమే కాకుండా రక్తంలో చక్కెర స్థాయిలను కూడా అదుపులో ఉంచుతుంది. టొమాటోలో మినరల్స్, విటమిన్లు, ప్రోటీన్లు ఉంటాయి. అలాగే ఈ కూరగాయలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. క్యాలరీలు తక్కువగా ఉంటాయి. విటమిన్ సి టమోటాలలో పుష్కలంగా లభిస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని కూడా మెరుగుపరుస్తుంది. దీనితోపాటు బరువు తగ్గాలనుకునే వారు క్యారెట్ కూడా తినాలి. ఇందులో కేలరీలు చాలా తక్కువ. క్యారెట్‌లోని విటమిన్ ఎ కంటి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఇది జీర్ణం కావడానికి సమయం పడుతుంది కాబట్టి ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచుతుంది. ఆకలిని కూడా తగ్గిస్తుంది.

## నిత్యం యవ్వనంగా కనిపించాలనుకుంటున్నారా..?



మన శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందించే ముఖ్యమైన ధాన్యాలలో రాగులు ఒకటి. మిల్లెట్లను వివిధ మార్గాల్లో, పలు ఆహార పదార్థాలలో వినియోగిస్తారు. రాగిపిండితో ఎన్నో ప్రయోజనాలు న్నాయి... రాగి ముద్ద, రాగి రోటీ, రాగి గంజి, రాగి అంబలి ఇలా పలు రకాలుగా తయారు చేసుకోని తీసుకుంటారు. మిల్లెట్‌లో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకలను బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. రాగులు పిల్లల సరైన అభివృద్ధికి కూడా ఉపయోగపడుతాయి.. వృద్ధులు, మహిళలు ఎముకల బలానికి మిల్లెట్ మాల్ట్ ను క్రమం తప్పకుండా తీసుకోవాలి. రాగి గంజి తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం..మిల్లెట్ మాల్ట్ ఎముకల బలానికి మినరల్స్ ఏర్పడటానికి బాగా దోహదపడుతుంది. రాగి మాల్ట్ తాగితే మన శరీరానికి శక్తి వస్తుంది. రాగుల్లోని పోషకాలు ముఖ్యంగా ప్రొటీన్లు, విటమిన్లు ఎ, బి, సి, మినరల్స్ మన శరీరానికి బలాన్ని ఇస్తాయి. దీంతో జీర్ణశక్తి పెరుగుతుంది. రాగుల్లో ఉండే అమైనో ఆమ్లాలు ట్రిప్టోఫాన్, ఇది ఆకలిని తగ్గిస్తుంది. దీని వినియోగం బరువును అదుపులో ఉంచుతుంది. మిల్లెట్ పిండితో చేసిన ఆహారాన్ని తినడం వల్ల జీర్ణక్రియ మందగిస్తుంది. రాగులు గుండె బలహీనత, ఉబ్బసాన్ని తగ్గిస్తాయి.

## టీ, కాఫీ తాగడం వల్ల కాలేయం దెబ్బతింటుందా?

చాలా మంది టీ లేదా కాఫీతో రోజును ప్రారంభిస్తారు. అయినప్పటికీ, టీ లేదా కాఫీని అధికంగా తీసుకోవడం ఆరోగ్యానికి ప్రమాదకరమని చెబుతున్నారు నిపుణులు. ఇప్పుడు దీనిపై నిపుణులు తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. సాధారణంగా టీ లేదా కాఫీ ఎక్కువగా తీసుకోవడం ఆరోగ్యానికి ప్రమాదకరం. అతిగా తినకూడదు. టీ, కాఫీ కాలేయంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయి..



# క్రీడలు

## దక్షిణాఫ్రికాతో ఏకైక టెస్టు.. రెండో రోజు ముగిసిన ఆట




దక్షిణాఫ్రికాతో ఏకైక టెస్టు మ్యాచ్‌లో భారత అమ్మాయిల జట్టు భారీ విజయం దిశగా సాగుతోంది. ఓవర్ నైట్ 525/4 స్కోరుతో రెండో రోజు ఆటను ప్రారంభించిన భారత్.. 603/6 వద్ద డిక్లేర్డ్ చేసింది. అనంతరం దక్షిణాఫ్రికా మొదటి ఇన్నింగ్స్‌ను ఆరంభించింది. రెండో రోజు ఆట ముగిసేసరికి ఆ జట్టు 236/4 స్కోరు చేసింది. ఓపెనర్లు వోల్వార్ట్ (20), అన్నేకే (39) పరుగులు చేశారు. వన్‌డౌన్ బ్యాటర్ సునే లూస్ (65) అర్ధ శతకం బాదింది. డెల్మీ టక్కర్ (0) డకౌట్ అయింది. ప్రస్తుతం మారిజానే కాప్ (69లిబీ 125 బంతుల్లో 8 ఫోర్లు), నాడిన్ డి క్లర్క్ (27లిబీ 28 బంతుల్లో 5 ఫోర్లు) క్రీజులో ఉన్నారు. భారత బౌలర్లలో స్నేహ్ రాణా 3, దీప్తి శర్మ ఒక వికెట్ పడగొట్టారు. తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోరు చేసిన టీమ్‌ఇండియా అద్భుతమైన రికార్డు సృష్టించింది. 90 ఏళ్ల ఉమెన్స్ టెస్టు క్రికెట్ చరిత్రలో అత్యధిక స్కోరు చేసిన జట్టుగా భారత్ అవతరించింది. అంతకుముందు ఆస్ట్రేలియా పేరిట ఈ రికార్డు ఉండేది. ఇదే ఏడాది ఫిబ్రవరిలో దక్షిణాఫ్రికాపైనే 575/9 (డిక్లేర్డ్) ఆసీస్ స్కోరు చేసింది. ఓవర్ నైట్ 525/4 స్కోరుతో రెండో రోజు ఆటను ప్రారంభించిన భారత బ్యాటర్లు హర్మన్ (69), రిచా ఘోష్ (86) ఐదో వికెట్‌కు 143 పరుగులు జోడించారు. ఆ తర్వాత వీరిద్దరూ స్వల్ప వ్యవధిలో ఔటయ్యారు.

## మ్యాచ్‌ను 'బ్రాడ్‌కాస్టింగ్' గెలిపించదు కదా..

### మైకెల్ వాన్‌కు గంగూలీ కౌంటర్



టీ20 ప్రపంచ కప్ ఫైనల్‌లో తలపడేందుకు భారత్-దక్షిణాఫ్రికా జట్లు సిద్ధంగా ఉన్నాయి. మెగా టోర్నీలో తొలిసారి సౌతాఫ్రికా తుదిపోరుకు అర్హత సాధించగా.. టీమ్‌ఇండియాకిది మూడోసారి. 2007లో ధోనీ నాయకత్వంలో భారత్ విజేతగా నిలిచింది. ఇప్పుడు రోహిత్ కెప్టెన్సీలో మరోసారి ఛాంపియన్ కావాలనే లక్ష్యంతో బరిలోకి దిగింది. సెమీస్‌లో పటిష్ఠమైన ఇంగ్లాండ్‌ను చిత్తు చేసి మరీ ఫైనల్‌కు దూసుకొచ్చింది. అయితే, ఇంగ్లిష్ జట్టు మాజీ కెప్టెన్ మైకెల్ వాన్ నోటిదురుసు మాత్రం తగ్గలేదు. రెండో సెమీ ఫైనల్ జరిగిన గయానా పిచ్ స్పిన్‌కు సహకరించేలా భారత్ కోసం మార్చారని వాన్ విమర్శించాడు. అలాగే టీమ్‌ఇండియాకు అనుకూలంగా ఉండే 8పీఎం స్లాట్‌ను ఐసీసీ కేటాయించడం సరైంది కాదని వ్యాఖ్యానించాడు. ఇప్పటికే వాన్‌కు అశ్విన్, హర్భజన్ చురకలు అంటించారు. తాజాగా భారత మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ కూడా వాన్ వ్యాఖ్యలపై తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. "మైకెల్ వాన్ నాకు స్నేహితుడే. అతడు ఇలాంటి వ్యాఖ్యలు ఎందుకు చేశాడో తెలియదు. చాలామంది చెబుతున్నట్లు ప్రపంచ క్రికెట్‌పై భారత్ ఆధిపత్యం ఉంది. అది ప్రదర్శన చేయడం, బ్రాడ్‌కాస్టింగ్, ఆదాయం వల్ల మాత్రమే. అంతేకానీ, ఇతర అంశాలను ప్రభావితం చేయాల్సిన అవసరం లేదు. మీకు ఓ కంపెనీలో 80 శాతం వాటా ఉందనుకోండి.. మీకు వచ్చే డివిడెండ్లు, లాభాలు ఇతరుల కంటే ఎక్కువే వస్తాయి. ఇది జీవిత నియమం. భారత జట్టు కూడా అంతే. అత్యుత్తమ ప్రదర్శనతో ఫైనల్‌కు చేరింది. కెప్టెన్ రోహిత్ శర్మను ఇలా చూడటం ఆనందంగా ఉంది. ఆరు నెలల కిందట అతడిని ముంబయి కెప్టెన్సీ నుంచి తీసేసినా.. ఇప్పుడు టీమ్‌ఇండియాను వరల్డ్ కప్ ఫైనల్‌కు తీసుకెళ్లాడు" అని గంగూలీ ప్రశంసించాడు.

## భారత బ్యాటర్లు షంసీని టార్గెట్ చేస్తే చాలు: ఉతప్ప




టీ20 ప్రపంచ కప్‌లో దక్షిణాఫ్రికా స్పిన్నర్ తంబ్రిజ్ షంసీ అత్యంత ప్రభావం చూపిస్తున్నాడు. నాలుగు మ్యాచుల్లోనే 11 వికెట్లు తీశాడు. స్పిన్‌కు సహకరించే విండీస్ పిచ్‌లపై అతడిని ఎదుర్కోవడం కఠినమైన సవాల్ అని క్రికెట్ విశ్లేషకుల అభిప్రాయం. అయితే, భారత్‌తో ఫైనల్‌లో అతడే ఎక్కువ పరుగులు ఇస్తాడని మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప వ్యాఖ్యానించడం గమనార్హం. "షంసీ తుది జట్టులో ఉంటే నేను చాలా సంతోషిస్తా. బార్బడోస్ వేదికగా జరగనున్న మ్యాచ్‌లో బార్ట్‌మన్ కూడా ఉండాలి. వీరిద్దరిలో ఒకరికే అవకాశం అంటే మాత్రం షంసీ వైపు మొగ్గు చూపిస్తా. ఎందుకంటే అతడి బౌలింగ్‌లోనే భారత బ్యాటర్లు టార్గెట్ చేసి ఎక్కువ పరుగులు రాబట్టేందుకు వీలుంది. అతడు వికెట్లు తీసినా.. కనీసం 45ం పరుగులు సాధించే అవకాశం ఉంది. ఇప్పుడున్న భారత బ్యాటింగ్ లైనప్‌ను చూసి ఈ మాట చెబుతున్నా. మనకు అతడు ఉండటం బిగ్ డీల్ అవుతుంది" అని ఉతప్ప తెలిపాడు. "షంసీ బౌలింగ్‌లో ఎక్కువగా స్వీప్ షాట్లు ఆడాలి. ఈ విషయంలో భారత బ్యాటర్లు పరిస్థితి బెటర్‌గానే ఉంది. అదిల్ రషీద్, లివింగ్‌స్టోన్ బౌలింగ్‌లో ఇలానే ఆడి పరుగులు రాబట్టారు. ఈసారి కూడా అలాంటి మ్యాచ్ ప్రదర్శనే చేయాలి. అయితే, తుది జట్టులో షంసీని ఉంచుతారా? బార్ట్‌మన్‌ను తీసుకుంటారా? అనేది చూడాలి" అని అశ్విన్ వెల్లడించాడు.







IRS PUBLICATIONS, 13-2-819-2, RAMBO RESIDENCE, RTC BUS STAND ROAD, SRINIVAS NAGAR, ANANTAPUR ANANTAPUR, ANDHRA PRADESH, 515001 GSTIN: 37AAJFI5233N1ZY TEL:7672042522 - EDITOR : M. IRSHAD BAIG - CELL - 918500425222.